RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 71 ఆదివారం, ఏప్రిల్ 14, 2024 పేజీలు : 4

## బిజెపికి 200 సీట్లు కూడా రావు: మమత

జల్పాయ్‌గురి: ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్న హామీలను బూటకాలుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపి 200 సీట్లు కూడా గెలవలేదని టిఎంసి అధినేత్రి జోస్యం చెప్పారు. శనివారం నాడిక్కడ ఒక ఎన్నికల సభలో ఆమె ప్రసంగిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన దేశ రాజ్యాంగాన్ని బిజెపి నాశనం చేస్తోందని ఆరోపించారు. బెంగాల్ కోసం నరేంద్ర మోఈ ప్రభుత్వం ఏం చేసిందని ఆమె ప్రశ్నించారు. ప్రధాని మోడీ గ్యారంటీల వలలో చిక్కుకోవద్దని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కేవలం బూటకాలు మాత్రమేనని ఆమె ఆరోపించారు.

### పల్లవి పటేల్‌తో ఒవైసీ కూటమి...

## తొలి జాబితా విడుదల



లక్నో: ఉత్తరప్రదేశ్‌లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మూడు ప్రధాన కూటములు ఏర్పడ్డాయి. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్‌సమాజ్ వాదీ పార్టీల ఇండియా కూటమితోపాటు ఇప్పుడు పీడీఎం (పిచ్చా, దళిత, ముసల్మాన్) కూటమి కూడా బరిలో నిలిచింది. అప్నాదళ్ కమలావాడి(ఎడీకె) నాయకురాలు పల్లవి పటేల్, ఏఐఏఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కలిసి పీడీఎం (పీడీఎం) కూటమిని ఏర్పాటు చేశారు. ఈ కూటమి ఉత్తరప్రదేశ్ లో తొలి జాబితా విడుదల చేసింది. ఈ రెండు పార్టీలు కలిసి ఏడు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాయి. పీడీఎం తొలి జాబితాలో బరేలీ నుంచి సుభాష్ పటేల్, హత్రాస్ నుంచి జైవీర్ సింగ్ ధంగర్, ఫిరోజాబాద్ నుంచి న్యాయవాది ప్రేమ్ దత్ బఘేల్, రాయ్‌బరేలీ నుంచి హాఫీజ్ మహ్మద్ మొబీన్, ఫతేపూర్ నుంచి రామకృష్ణ పాల్, భదోహి నుంచి ప్రేమ్ చంద్ బింద్, చందౌలీ నుంచి జవహర్ బింద్ పేర్లు అభ్యర్థులుగా ప్రకటించారు. ఈ సమాచారాన్ని పీడీఎం కార్యాలయ కార్యదర్శి మహ్మద్ ఆషిక్ తెలిపారు.

## ఏపి సిఎం జగన్‌పై... రాళ్లతో దాడి

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిపై దుండగులు రాళ్లతో దాడి చేశారు. శనివారం విజయవాడలోని సింగ్‌నగర్‌లో మేమంతా సిద్ధం బస్సుయాత్రలో ఉన్న సిఎం జగన్‌పై ఈ దాడి జరిగింది. బస్సుపైనుంచి ప్రజలకు అభివాదం చేస్తుండగా దుండగులు విసిరిన రాళ్లలో ఒక రాయి సూటిగా వచ్చి జగన్‌ను తాకింది. జగన్ ఎడమ కంటికి పైభాగన ఉన్న కనుబోమ్మపై తాకటంతో రక్తగాయం అయింది. సిఎం పక్కనే ఉన్న ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాస్ కంటికి కూడా మరో రాయి తాకింది ఆయన కంటికి కూడా గాయం అయింది. బస్సులో ఉన్న వైద్యులు ముఖ్యమంత్రికి ప్రధమ చికిత్స అందించారు. అనంతరం జగన్ బస్సు యాత్రను ఆపకుండా కొనసాగించారు. విజయవాడ నగరంలో మూడున్నర గంటల పాటు అప్రతిహాతంగా బస్సుయాత్రను కొనసాగించారు. జనం ముఖ్యమంత్రిని చూసేందుకు భారీగా తరలివచ్చారు.



### టిడిపి కుట్రలో భాగమే సిఎంపై దాడి

తెలుగుదేశం పార్టీ నేతల కుట్రలో భాగంగానే ముఖ్యమంత్రి జగన్‌పై దాడి జరిగిందని వైసిపినేతలు ఆరోపించారు. కృష్ణాజిల్లాలో ముఖ్యమంత్రి బస్సుయాత్రకు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేకనే కడుపు మంటతో తెలుగుదేశం నేతలు దాడి చేయించారన్నారు. ఓటమి భయంతో ఉక్రోషంతో చంద్రబాబు నాయుడు రగిలిపోతున్నారిని, అందుకే మొన్ననే జగన్ ఏం చేస్తానో నీకు చూపిస్తా అంటూ చంద్రబాబు వార్నింగ్ కూడా ఇచ్చారని తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని గుర్తించేందుకు పోలీసులు గాలింప చర్యలు చేపట్టారు.

## కంగనపై విక్రమాదిత్య పోటీ

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లోని మండి లోక్‌సభ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా రాష్ట్ర మంత్రి విక్రమాదిత్య సింగ్ పోటీ చేస్తారని ఆయన తల్లి, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రతిభా సింగ్ శనివారం వెల్లడించారు. బిజెపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సినీ నటి కంగనా రనౌత్‌పై విక్రమాదిత్య పోటీ చేస్తారని ఆమె తెలిపారు. మండి ప్రజలు ఎల్లప్పుడూ తమ వెంటే ఉన్నారని ఆమె చెప్పారు. మండి లోక్‌సభ స్థానం నుంచి మూడుసార్లు గెలుపొంది ప్రస్తుతం సిట్టింగ్ ఎంపిగా ప్రతిభా సింగ్ ఉన్నారు. విక్రమాదిత్యపై కంగన చేస్తున్న వ్యాఖ్యలను తాను ఖాతరు చేయబోనని ఆమె చెప్పారు. క్లిష్ట పరిస్థితులలో సైతం తాను మండి నుంచి గెలుపొందానని ఆమె తెలిపారు. తాను బీఫ్ తింటానంటూ గతంలో ఇచ్చిన ఇంటర్వ్యూ గురించి విక్రమాదిత్య చేసిన వ్యాఖ్యలపై గురువారం కంగన స్పందిస్తూ మండి ఏమీ విక్రమాదిత్య తాతల జాగీరు కాదని, తనను ఎవరూ బెదిరించి వెనక్కు పంపించలేరని చెప్పారు. దీనిపై విక్రమాదిత్య శుక్రవారం స్పందిస్తూ ఆమెకు సద్బుద్ధిని ప్రసాదించి దేవభూమి నుంచి వాపసు వెళ్లాలని శ్రీరాముడిని ప్రార్థిస్తున్నానని చెప్పారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజల గురించి ఆమెకు ఏమీ



తెలియదని, ఈ ఎన్నికల్లో ఆమె గెలిచే ప్రసక్తే లేదని విక్రమాదిత్య చెప్పారు.

### ఈసారి కాంగ్రెస్‌కు ఎక్కువ సీట్లు రావడం...

## ఖాయం



కోల్‌కతా: 2019తో పోల్చితే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తుందని ఆ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి పి. చిదంబరం జోస్యం చెప్పారు. తమిళనాడు, కేరళలో ఇండియా కూటమి తిరుగులేని విజయాన్ని నమోదు చేసుకుంటుందని పేర్కొన్నారు. పిటిఐవార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడారు. దేశంలో హిందూమతానికి లేదా హిందువులకు ఎలాంటి ముప్పు లేదని, ప్రధాని మోడీ హిందుత్వను రక్షిస్తున్నట్టుగా చూపడానికి, ప్రతిపక్షాలను హిందూ వ్యతిరేకులుగా చిత్రీకరిస్తున్నారని చిదంబరం వ్యాఖ్యానించారు. ఇది బీజేపీ అనుసరిస్తున్న ఓ వ్యూహం. ఈ ఎన్నికల్లో బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీని ఢీకొట్టబోతున్నారు. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో దీదీ మరోసారి పట్టు నిలుపుకుని ఇండియా కూటమిని బలోపేతం చేస్తారన్నారు. కేరళలో రెండు ఫ్రంట్‌లు (యుడిఎఫ్, ఎల్‌డిఎఫ్) 20 సీట్లను గెల్చుకుంటాయి. అక్కడ బీజేపీకి ఒక్క సీటుకూడా రాదు. కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజాదరణ పొందాయి. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు చాలా ఎక్కువ సీట్లు వస్తాయి. గత 2019 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 52 సీట్లు గెలుచుకుంది. ఈసారి గెలుచుకోబోయే స్థానాలపై మాకు ఒక అంచనా ఉంది. హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహార్, జార్ఖండ్, ఢిల్లీలలో ఇండియా కూటమి గణనీయమైన సీట్లో విజయం సాధిస్తుంది అని చిదంబరం వివరించారు.

## ఉగ్రవాదులకు రూల్స్ ఉండవు: జై శంకర్



పుణె : గత పదేళ్లలో దేశ విదేశాంగ విధానంలో గణనీయమైన మార్పు వచ్చిందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనేందుకు ఈ మార్పేసరైన విధానమని కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి ఎస్. జైశంకర్ అన్నారు. ముష్కరులకు ఎలాంటి నియమాలు ఉండనప్పుడు, దాడులకు ప్రతిస్పందన కూడా అలాగే ఉంటుందన్నారు. మహారాష్ట్ర లోని పుణెలో జరిగిన ఓ కార్యక్రమంలో జైశంకర్ పాల్గొన్నారు. ఉగ్రవాద ముప్పు, దేశ దౌత్య సంబంధాల వంటి అంశాలపై యువత అడిగిన ప్రశ్నలకు ఆయన బదులిచ్చారు. ఏయే దేశాలతో సంబంధాలు కొనసాగించడం కష్టంగా ఉందని అడగ్గా, పొరుగున ఉన్న పాకిస్థాన్ అని పేర్కొన్నారు. ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ఆమోదించేది లేదని దాయాదిని ఉద్దేశిస్తూ మరోసారి తేల్చి చెప్పారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని తమ ప్రయోజనాలకు ఉపయోగిస్తోందని మనం మొదట్నుంచీ స్పష్టంగా ఉంటే అప్పుడు భారత విదేశాంగ విధానం భిన్నంగా ఉండేది. అయితే 2014 నుంచి మన విదేశీ విధానంలో 50 శాతం మార్పు వచ్చింది. అది కూడా ఉగ్రవాదంపై మనం స్పందించే తీరుల్లోనే... ముంబై దాడుల తరువాత ఉగ్రవాదంపై భారత్ స్పందించాలని అందరూ అనుకున్నారు. ఆ సమయంలో పాకిస్థాన్‌పై దాడి చేయడం కంటే చేయకపోవడం వల్లే ఎక్కువ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఒకవేళ 26/11 ముంబై పేలుళ్ల వంటి ఘటన ఇప్పుడు జరిగితే దానికి మనం ప్రతీకారం తీర్చుకోకపోతే, తర్వాతి దాడులను మనం ఎలా నిరోధించగలం? అని జైశంకర్ అన్నారు.

### కాంగ్రెస్ గెలుపు కోసం రేవంత్...

## కొత్త స్ట్రాటజీ

హైదరాబాద్: కాంగ్రెస్ కంచుకోట ఉమ్మడి నల్లగొండ జిల్లాపై ముఖ్యమంత్రి రేవంత్ ఫోకస్ పెట్టారా..? ఉమ్మడి జిల్లాలోని రెండు సిట్టింగ్ పార్లమెంటు స్థానాలపై రేవంత్ కొత్త స్ట్రాటజీని అమలు చేస్తున్నారా..?

నల్గొండ జిల్లా కాంగ్రెస్ పై పట్టు కోసం రేవంత్ ప్రయత్నిస్తున్నారా..? అంటే ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదే అనిపిస్తోంది.

అనుచరుడు చామల కిరణ్ కోసం రేవంత్ ఓ మెట్టు దిగినట్టు కనిపిస్తోంది. మునుగోడు ఎమ్మెల్యే



కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో సీఎం రేవంత్ కు సఖ్యత కుదిరిందట. జిల్లాలో తన టీమ్ ఏర్పాటు కోసమే దిగ్గజనేతల మధ్య సమన్వయం కోసం స్వయంగా సీఎం రేవంత్ రంగంలోకి దిగారు. ఇంతకు ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ రాజకీయాల్లో రేవంత్ రెడ్డి పట్టు సాధిస్తారా.. అనే చర్చనీయాంశంగా మారింది.

కంచుకోటగా ఉన్న ఉమ్మడి నల్లగొండ జిల్లాలో కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించింది.

## రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం: మంత్రి సీతక్క

**ఆసిఫాబాద్:** రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లు గెలిచి రాహుల్‌గాంధీని ప్రధానమంత్రి చేయడమే తమ లక్ష్యమని మహిళా, శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క అన్నారు. ఎన్నికల ప్రచారంలో



భాగంగా శనివారం జిల్లాకేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో నిర్వహించిన నియోజకవర్గస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశానికి అమె ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్, బీజేపీ కాంగ్రెస్‌పార్టీని కుటుంబపాలన అని ఆరోపిస్తున్నారని వారిది కుటుంబ పార్టీ కాదని త్యాగాల కుటుంబమన్నారు. ఇందిరాగాంధీ, రాహుల్‌గాంధీ దేశంకోసం ప్రాణత్యాగాలు చేశారన్నారు. తెలంగాణకోసం వేలాదిమంది ప్రాణత్యాగా లతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలనతో రాష్ట్ర సంపదనంత దోచుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ స్థానానికి డమ్మీ అభ్యర్థిని పెట్టారని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఫైర్ అయి కౌంటర్ ఇచ్చారు.

## ఇంటికొచ్చి చంపేస్తా

కాలిఫోర్నియా : స్థానిక అధికారులను చంపేస్తానని బెదిరించిన భారతీయ సంతతి మహిళను స్థానిక పోలీసులు అరెస్టు చేశారు. ఉగ్రవాద స్థాయిలో బెదిరింపులకు దిగిన ఈ మహిళను రిద్ధి పటేల్‌గా గుర్తించారు. ఇటీవల కాలిఫోర్నియాలోని బేకర్స్‌ఫీల్డ్ నగర పాలక మండలి సమావేశం జరిగింది. ఈ దశలో ఈ మహిళ మేయర్‌ను ఉద్దేశించి ఏకంగా చంపేస్తానని బెదిరించినట్లు నిర్ధారణ అయింది. అమెరికా పట్ల ఆమె ఆగ్రహానికి కారణం ఉంది. ఇజ్రాయెల్ హమాస్ ఘర్షణలో కాల్పుల విరమణ తీర్మానానికి అమెరికా మద్దతు ప్రకటించకపోవడం పట్ల ఆమె ఈ సిటీ కౌన్సిల్ సభలో మండిపడ్డారని వెల్లడైంది. మేయర్ ఇతర ఉన్నత స్థాయి వారు ఎందుకు దీనిపై స్పందించడం లేదని వారిని చంపినా పాపం కాదని చెప్పడం వివాదాస్పదం అయింది. చివరికి ఆమె అరెస్టుకు దారితీసింది.



## నీటి సమస్యలపై టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు : పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ లో నీటి సమస్యల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేసినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. వర్షాభావ పరిస్థితులతో భూగర్భ జలాలు అడుగంటడంతో ఈ వేసవిలో నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ఈ క్రమంమంలో ప్రజలు నీటి కొరత ఏర్పడితే 155313కు ఫోన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో హైదరాబాద్‌కు 2300 ఎంఎల్‌డీల నీటిని సరఫరా ఉండేదని, ప్రస్తుతం 2450 ఎంఎల్‌డీల నీటిని అందిస్తున్నామన్నారు. 700 ట్యాంకర్ల ద్వారా సిటీలో నీటిని సరఫరా చేస్తున్నామని తెలిపారు. నాగార్జున సాగర్, ఎల్లంపల్లి, హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్, సింగూరులో నీటి నిల్వలు ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ నీటిని సరఫరా చేస్తున్నామని పొన్నం తెలిపారు. హైదరాబాద్ రింగ్ రోడ్డు పరిధిలో ఎక్కడ నీటి ఎద్దడి ఏర్పడినా టోల్ ఫ్రీ నంబర్ 155313కు ఫోన్ చేయవచ్చని పేర్కొన్నారు.



## సంపాదకీయం

### అత్యున్నత గౌరవం వెనుక అంతరార్థం ఏమిటి?

సాక్షాత్తూ ప్రధానమంత్రే పార్లమెంటులో అసత్యాలూ అర్ధసత్యాలూ పావుసత్యాలూ చెప్పకూడదు కదా? బుధవారం నాడు రాజ్యసభలో అరివీరభయంకరంగా మాట్లాడుతూ, తమ ప్రభుత్వం వస్తే కానీ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు భారతరత్న గౌరవం దక్కలేదని నరేంద్రమోదీ అన్నారు. కాంగ్రెస్ వాళ్లు ఎప్పుడూ తమ కుటుంబం వారికే భారతరత్నలు ఇచ్చారన్నారు. కాంగ్రెస్ ప్రాధాన్యాల గురించి చర్చించవచ్చు, తప్పులేదు. కానీ, అంబేద్కర్‌కు అత్యున్నత పౌరగౌరవ ప్రదానాన్ని తమ ఖాతాలో వేసుకోవడమే విచిత్రం. 1990 మార్చి 31 నాడు అంబేద్కర్‌కు మరణానంతరం భారతరత్న ప్రకటించారు. అప్పుడు కేంద్రంలో విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ నాయకత్వంలోని నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఆ ప్రభుత్వానికి బీజేపీ వెలుపలినుంచి మద్దతు ఇచ్చిన మాట నిజమే కానీ, ప్రభుత్వ నిర్ణయంలో వారి పాత్ర ఉందని ఎట్లా చెప్పగలం? ప్రధానిగా విపిసింగ్ సామాజిక న్యాయం గురించి పట్టింపుగా ఉన్నారు. భారతరత్నతో పాటు, పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ చిత్రపటావిష్కరణ కూడా ఆ వెనువెంటనే జరిగింది. ఇందుకు దేశంలో ఆనాడు వస్తూ ఉండిన మార్పులే కారణం. దేశవ్యాప్తంగా దళిత చైతన్యం పెరుగుతున్నది, కాన్షీరామ్ ప్రభావం విస్తరిస్తున్నది. ఈ నేపథ్య కారణాలు కాదని, అప్పటికే రామజన్మభూమిలో తలమునకలై ఉన్న బీజేపీ, అంబేద్కర్ పేరును ప్రతిపాదించిదని ఎట్లా చెప్పగలం? కాకపోతే, మండల్ నిర్ణయాన్ని వ్యతిరేకించినట్టు, అంబేద్కర్‌కు భారతరత్నను బీజేపీ వ్యతిరేకించలేదు, అంతవరకు ఆ కీర్తిలో వాటా ఇవ్వవచ్చు. నిజంగా విపిసింగ్ భారతరత్న నిర్ణయాలలో తన ప్రమేయం ఉంటే, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఇమ్మని బీజేపీ చెప్పి ఉండేది. అప్పటికే లాల్ కృష్ణ ఆడ్వానీ అభినవ సర్దార్ పటేల్‌గా రూపొందుతూ ఉన్నారు. సర్దార్ పటేల్‌కు భారతరత్న ఆ మరుసటి సంవత్సరం, పి.వి. నరసింహారావు ప్రధానిగా ఉండగా ప్రకటితమైంది. రాజీవ్ గాంధీకి, జనతారాజకీయాల కురువృద్ధుడు మొరార్జీ దేశాయ్‌కు కూడా పీవీ హయాంలోనే భారతరత్నలు వచ్చాయి. కాంగ్రెస్ ప్రభుత్వాలు తమ నాయకపరివారానికి లేదా అస్మదీయులకు మాత్రమే అత్యున్నత పురస్కారాలు ఇచ్చాయని మోదీ అన్నమాట కూడా వాస్తవం కాదు. జవహర్ లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీలకు వారు పదవుల్లో ఉండగానే భారతరత్న ఇవ్వడం ఈ రోజు అనుచితంగా అనిపించవచ్చు కానీ, స్వాతంత్ర్యానంతర కాలపు తొలిసంవత్సరాలలో నెహ్రూకు ఉండిన జనాదరణ, బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలో ఇందిర ప్రాచుర్యం నేపథ్యంలో ఆ గౌరవాలను చూడాలి. పౌరపురస్కారాల ప్రారంభం తరువాత, మొట్టమొదటి భారతరత్న గౌరవం నోబెల్ పొందిన శాస్త్రవేత్త సి.వి. రామన్‌కు 1954లో దక్కింది. ఆ తరువాత, జాతీయోద్యమకాలానికి చెందిన అనేకమంది ప్రముఖులకు, వివిధరంగాల మేధావులకు భారతరత్నలు ఇచ్చారు. 1970 దశకం నుంచి ప్రమాణాలు పలచబడడం మొదలయింది. భారతరత్నల ప్రకటనే అరుదు అయింది. 1990 దశకం మలుపులో జరిగిన ప్రకటనలు, దేశరాజకీయాలలో వస్తున్న మార్పులకు సూచనలుగా చెప్పుకోవచ్చు. మొదటి ఎన్‌డీఏ ప్రభుత్వంలో ఆశ్చర్యకరంగా ఒక్క మితవాద రాజకీయవాదికీ భారతరత్నలు ఇవ్వలేదు. వాజపేయి ప్రధానిగా ఉన్న కాలంలో సంగీతకళాకారులు పండిట్ రవిశంకర్, బిస్మిల్లా ఖాన్, భీమ్ సేన్ జోషి, అస్సాం ప్రజానాయకుడు గోపినాథ్ బోర్డోలోయి, నోబెల్ గ్రహీత అమర్త్య సేన్, సంపూర్ణ విప్లవ వాది జయప్రకాశ్ నారాయణ్.. వీరూ భారతరత్నలు. మొదటి, రెండో ఎన్‌డీఏ ప్రభుత్వాల మధ్య, వాజపేయికి, నరేంద్రమోదీకి మధ్య ఉన్న తేడాను భారతరత్నల ప్రదానంలో కూడా చూడవచ్చు. రావడం రావడమే వాజపేయి, మదన్ మోహన్ మాలవీయకు భారతరత్నలు ఇచ్చారు. మాలవీయ జాతీయోద్యమకాలపు మత, మితవాది. నానాజీ దేశ్‌ముఖ్‌కు ఇవ్వడం ద్వారా జనసంఘ్ కోవలోని ప్రభుత్వమే అధికారంలో ఉన్నదని, ఇది నెహ్రూ, గాంధీయేతర పరంపర అని బీజేపీ ప్రభుత్వం చాటి చెప్పింది. ఇతరులకు కూడా మోదీ హయాంలో రత్నాలు దొరకలేదని కాదు. ప్రణబ్ ముఖర్జీ, తాజాగా కర్పూరీ ఠాకూర్ బీజేపీ మార్గీయులు కారు కానీ, వారికి గౌరవం ఇచ్చిన సందర్భాలకు రాజకీయ సందర్భం ఉన్నది. ఇక లాల్ కృష్ణ ఆడ్వానీ. ఆయన భారతరత్నకు అర్హుడా కాదా? ఆయనకు ఎందుకు ఇచ్చినట్టు? వంటి చర్చలేవో మీడియాలో జరుగుతున్నాయి. ?సర్వసాధారణ అర్హతల గురించిన చర్చల వల్ల ఉపయోగం లేదు. బీజేపీ ప్రమాణాల ప్రకారమే అయినా, ఆడ్వానీని గౌరవించాలని మోదీ ప్రభుత్వం ఎందుకు అనుకున్నది అన్న ప్రశ్న రావడం అకారణం కాదు. రామమందిర ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆడ్వానీ ఎందుకు వెళ్లలేదు అన్న కుతూహలం దేశమంతా ఉన్నది. ఆయనను రావద్దన్నారని, లేదు, ఆయనే రాలేనన్నారని అనుకున్నారు. ఆయన వస్తున్నారని విశ్వహిందూపరిషత్ నేతలు చెప్పినట్టు మళ్లీ వార్తలు వచ్చాయి. రామాలయ ఉద్యమంలో ముఖ్యపాత్ర వహించిన ఆడ్వానీ, మురళీమనోహర్ జోషి ఇద్దరూ అయోధ్య కార్యక్రమంలో కనిపించలేదు. రామాలయ సాధన మోదీ విజయంగా మాత్రమే ప్రదర్శించుకోవడానికి అలనాటి నేతలను ఎడం పెట్టారని కొందరు అర్థం చేసుకున్నారు.


---

### ముఖ్యమంత్రిని కలిసే అవకాశం లభించడంతో....

# నా బాధ్యత మరింతగా పెరిగింది

**- అప్పుడు ఇప్పుడు అదే ఆదరణ అందుకే రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారు**

**- సీనియర్ నాయకులు అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి**



**శామీర్ పేట, (గరుడ వార్త) :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో సీనియర్ నాయకులు అలియాబాద్ గ్రామ మాజీ సర్పంచ్ కమటం కృష్ణారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. శామీర్ పేట మండలం అలియాబాద్ గ్రామానికి చెందిన కమటం కృష్ణారెడ్డి శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్పుడు, ఇప్పుడు అదే ఆదరణతో ముందుకు సాగుతూ ప్రజా సంక్షేమానికై అకుంఠిత దీక్షతో ముందుకు సాగుతున్నారన్నారు. అలాగే శామీర్ పేటకు చెందిన, రాష్ట్ర హజ్ యాత్ర కమిటీ సభ్యుడు మహమ్మద్ ముజీబుద్దిన్ రేవంత్ రెడ్డిని తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వీరితోపాటు మేడ్చల్ నియోజకవర్గం ఇంచార్జ్ వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, ఉద్దమర్రి కి చెందిన విష్ణు గౌడ్ లు ముఖ్యమంత్రిని కలిశారు.

---

## కాంగ్రెస్ గెలుపు కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి



**శామీర్ పేట, (గరుడ వార్త) :** సునీత మహేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింలు యాదవ్ పిలుపునిచ్చారు. శనివారం ముడు చింతల పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొమ్మల పల్లి నర్సింలు యాదవ్ అధయక్షతన మండల వైస్ ఎంపీపీ మంద శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో లక్ష్మాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గా కటికెల గోపి, అలాగే గ్రామ వర్కింగ్ ప్రెసడెంట్ గా ఏళ్లగొని సంతోష్ కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ గా బందెల యాదగిరి నీ ఎన్ను కున్నారు. ఈ సందర్భంగా నరసింహ యాదవ్ మాట్లాడుతూ అందరం కలిసికట్టుగా పనిచేసి సునీతమహేందర్ రెడ్డి గెలుపు కోసం పాటుపడదామని పిలుపునిచారు. అందరం ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేద్దామాన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి జగన్నాథం, వంగ లక్ష్మా రెడ్డి, మహేందర్ రెడ్డి, కీసరి నర్సింలు, ఉద్దమరీ వెంకటేష్, మర్యాల వీరేశం గుప్త, కటికెల వైద్యనాథ్, నవీన్ గౌడ్, భూపాల్ రెడ్డి, జెర్రీ పోతుల నర్సింలు, వెంకట రమణ రెడ్డి, బాల్ నర్సింహ, రాజేందరప్రసాద్ గౌడ్, మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

---

## 10 రోజుల ఎన్ఐఏ కస్టడీకి రామేశ్వరం కేఫ్ పేలుడు నిందితులు



బెంగళూరు: రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో అరెస్టయిన ఇద్దరు నిందితులను తదుపరి దర్యాప్తు కోసం 10 రోజుల జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) కస్టడీని మంజూరు చేస్తూ ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు శనివారం ఉత్తర్వులు జారీచేసింది. కోల్‌కత సమీపంలో అదుపులోకి తీసుకున్న ఇద్దరు నిందితులు ముస్సావీర్ హుస్సేన్ షాజీబ్, అబ్దుల్ మథీన్ అహ్మద్ తాహాను ఎన్ఐఏ అధికారులు శనివారం ప్రత్యేక ఎన్ఐఏ కోర్టులో హాజరుపరిచారు. మార్చి 1న బెంగళూరులోని బ్రూక్‌ఫీల్డ్‌లోగల రామేశ్వరం కేఫ్‌లో బాంబు పేలుడు సంభవించి 10 మంది గాయపడ్డారు. ఈ కేసులో ప్రధాన నిందితులుగా అనుమానిస్తున్న వీరిద్దరినీ కోల్‌కతా సమీపంలో అరెస్టు చేసి ట్రాన్సిట్ రిమాండ్‌పై ఇక్కడకు తీసుకువచ్చారు. రామేశ్వరం కేఫ్‌లో ఇంప్రూవైజ్డ్ ఎక్స్‌ప్లోజివ్ డివైజ్(ఐఇడి)ని షాజీబ్ అమర్చగా తాహా ఈ కుట్రకు సూత్రధారని ఎన్ఐఏ తెలిపింది. ఈ ఇద్దరు నిందితుల ఆచూకీ తెలిపిన వారికి రూ. 10 లక్షల చొప్పున బహుమానాన్ని అందచేస్తామని ఎన్ఐఏ గత నెల ప్రకటించింది. ఇలా ఉండగా & కర్నాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య రామేశ్వరం కేఫ్ పేలుడు కేసు నిందితులను అరెస్టు చేసినందుకు ఎన్ఐఏ, రాష్ట్ర పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు. ఇంటరాగేషన్ తర్వాత వాస్తవాలు బయటకు వస్తాయని ఆయన చెప్పారు.

---

## అంగరంగ వైభవంగా పండువగ పెద్దమ్మ తల్లి కళ్యాణం

**- అమ్మవారి కళ్యాణం లో పాల్గొన్న ఎమ్మెల్యే**





**శామీర్ పేట, (గరుడ వార్త) :** పెద్దమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం అందరి సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. శామీర్ పేట మండలం ఉప్పర్ పల్లి పరిధిలోని శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయం ప్రథమ వార్షికోత్సవం పురస్కరించుకొని వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య పెద్దమ్మతల్లి, పెద్దిరాజుల కళ్యాణం భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండుగ జరిపారు. అనంతరం భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. మధ్యాహ్నం అన్నదానం నిర్వహించగా భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అమ్మవారి కళ్యాణంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారికి పెద్ద ఎత్తున బోనాలను సమర్పించి మొక్కలు తీర్చుకున్నారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటులను చేపట్టారు.

---

## సిఎం స్టాలిన్ కోసం రాహుల్ స్వీట్ గిఫ్ట్



చెన్నై: తమిళనాడు పర్యటనలో ఉన్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికల ప్రచారం నుంచి కాస్త విరామం తీసుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి ఓ 'స్వీట్ గిఫ్ట్' తీసుకున్నారు. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ కోసం స్వయంగా దుకాణానికి వెళ్లి , ఓ స్వీట్ గిఫ్ట్ తీసుకున్నారు. ఆ కానుకను అందుకున్న సీఎం, రాహుల్ అభిమానానికి కృతజ్ఞతలు తెలిపారు. కోయం బత్తూరులో స్టాలిన్‌తో కలిసి రాహుల్ శుక్రవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న విషయం తెలిసిందే. ఈ సభ తరువాత నిన్న రాత్రి సింగనల్లూరు లోని ఓ మిఠాయి దుకాణానికి రాహుల్ వెళ్లారు. ఇందుకు సంబంధించిన వీడియోను కాంగ్రెస్ తమ సోషల్ మీడియా ఖాతాలో పంచుకుంది. అందులో కాంగ్రెస్ నేత రోడ్డు మధ్య లోని డివైడర్‌ను దాటి దుకాణానికి వెళ్లారు. రాహుల్‌ను చూసి షాపు సిబ్బంది ఆశ్చర్యానికి లోనయ్యారు. ఏం కావాలి సర్? అని అడగ్గా... మా బ్రదర్ స్టాలిన్ కోసం మైసూర్ పాక్ కొనాలి అని చెప్పడం వీడియోలో ఉంది. ఈ సందర్భంగా షాప్ లోని మిఠాయిలను రాహుల్ రుచి చూశారు. అనంతరం ఆ స్వీట్లను తీసుకుని స్టాలిన్ ఇంటికి వెళ్లి సీఎంకు అందించారు.

---

## ముచ్చటగా మూడోసారి ప్రధాని మోడీ యే

**- మల్కాజిగిరిలో బీజేపీ నేత ఈటెల గెలుపు తథ్యం - బీజేపీ రాష్ట్ర నాయకులు కాసుల ఈశ్వర్ గౌడ్**

**శామీర్‌పేట, (గరుడ వార్త) :** ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రి గా మోడీ గెలుపొందడం ఖాయమని బిజెపి రాష్ట్ర నాయకుడు కాసుల ఈశ్వర్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మల్కాజిగిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటెల రాజేందర్ భారీ మెజారిటీతో గెలుపొందారు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కారుడు, మచ్చలేని మహా నాయకుడు ఈటెల రాజేందర్ అన్న అందరి ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలువబోతున్నారని తెలిపారు. ప్రస్తుతం మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో బీజేపీ గాలి వీస్తోందని, ప్రజలంతా బీజేపీకి పట్టం కట్టెందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. దేశంకోసం– ధర్మంకోసం భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు అకర్షితులై వివిధ పార్టీల నాయకులు



బీజేపీలో చేరుతున్నారని చెప్పారు. దేశంలో కుల, మత, పేద, ధనిక, లింగ ప్రాంతీయత అనే భేదం లేకుండా ముచ్చటగా మూడోసారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీని చూడాలని ప్రజలంతా కోరుకుంటున్నారని తెలిపారు. దేశంలో బిజెపి అధికారంలోకి రావడానికి 400కు పైచిలుకు ఎంపీ సీట్ల మెజారిటీ అందించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. మినీ ఇండియాగా పిలవబడే అతి పెద్దదైన మల్కాజిగిరి పార్లమెంట్ బరి నుంచి పోటీ చేస్తున్న బిజెపి అభ్యర్థి ఈటెల రాజేందర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈశ్వర్ గౌడ్ కోరారు.


# హెల్త్ డ్రింక్స్ కేటగిరీ నుంచి బోర్న్‌విటాను తొలగించండి..

## కేంద్రం కీలక ఆదేశాలు




న్యూఢిల్లీ: ఈ కామర్స్ సంస్థలకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. బోర్న్‌విటా సహా ఇతర పానీయాలను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలని ఆదేశించింది. బోర్న్‌విటాలో చక్కర స్థాయిలు పరిమితికి మించి అధికంగా ఉన్నాయని ఇటీవలే ఎన్‌సీపీసీఆర్ నిర్ధారించిన విషయం తెలిసిందే. బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టం-2005లోని సెక్షన్ 3 కింద ఏర్పాటైన బాలల హక్కుల పరిరక్షణ సంస్థ ఎన్‌సీపీసీఆర్ (నేషనల్ కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్) ఇటీవలే సీఆర్‌పీసీ-2005 చట్టంలోని సెక్షన్ 14 కింద విచారణ చేపట్టింది. ఈ విచారణలో ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006లో 'హెల్త్ డ్రింక్' అని దేన్నీ నిర్వచించలేదని నిర్ధారణకు వచ్చినట్లు కేంద్రం ఏప్రిల్ 10 నాటి నోటిఫికేషన్‌లో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే బోర్న్‌విటా సహా కూల్‌డ్రింక్స్, బేవరేజెస్‌ను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి వెంటనే తొలగించాలని ఈ కామర్స్ సంస్థలను ఆదేశించింది. బోర్న్‌విటాలో చక్కెర స్థాయిలు అధికంగా ఉన్నాయని ఓ యూట్యూబర్ తన వీడియోలో విమర్శించడంతో ఈ వివాదం తెరపైకి వచ్చింది. పిల్లల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశం ఉంటుందని సదరు యూట్యూబర్ విమర్శించాడు. దీనిపై ఎన్‌సీపీసీఆర్‌కు కూడా ఫిర్యాదు చేశాడు. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌సీపీసీఆర్ విచారణ జరపగా.. బోర్న్‌విటాలో అనుమతించిన దానికంటే అధికంగా చక్కెర స్థాయిలు ఉన్నట్లు గుర్తించింది. ఈ నేపథ్యంలో కేంద్రం తాజాగా ఆదేశాలు జారీ చేసింది. అన్ని ఈ కామర్స్ కంపెనీలు, పోర్టల్స్ నుంచి బోర్న్‌విటా సహా అన్ని డ్రింక్స్, బేవరేజెస్‌ను 'హెల్త్ డ్రింక్స్' కేటగిరీ నుంచి తొలగించాలని ఆదేశించింది.

# యూపీలో 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులకు బేషరతుగా మద్దతు: ఆప్





లక్నో: ఉత్తరప్రదేశ్‌లో 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులకు బేషరతుగా మద్దతు ఇస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. ప్రజాస్వామ్యాన్ని రక్షించడానికి, నిరంకుశ ప్రభుత్వాన్ని అంతం చేయడానికి ఈ లోక్‌సభ ఎన్నికలు జరుగుతున్నాయని పేర్కొంది. ఆప్ నాయకుడు, రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. ఉత్తరప్రదేశ్‌లో 'ఇండియా' బ్లాక్ అభ్యర్థులకు తమ పార్టీ పూర్తిగా మద్దతు ఇస్తుందని తెలిపారు. అయితే తమ పాత్ర ఏమిటి, ప్రచారంలో ఎవరు పాల్గొంటారు అన్నది కాంగ్రెస్‌తో చర్చించిన తర్వాత నిర్ణయిస్తామని చెప్పారు. ఎస్పీ అభ్యర్థులకు పూర్తిగా మద్దతు ఇస్తామని అన్నారు. దీని కోసం ఎలాంటి షరుతులు లేదా డిమాండ్లు లేవని స్పష్టం చేశారు. కాగా, ఎస్పీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన ఆప్‌కు అఖిలేష్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ప్రస్తుత ఎన్నికలు సాధారణ పరిస్థితుల్లో జరుగడం లేదని, రాజ్యాంగాన్ని పరిరక్షించడం కోసమేనని అన్నారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్, జేఎంఎం అధినేత హేమంత్ సోరెన్‌ను జైలుకు పంపారంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. ఎన్నికల్లో ఓడిపోతామన్న భయంతోనే బీజేపీ ఇలా చేస్తోందని విమర్శించారు.

# మామ మాట.. బోరుమని ఏడ్చిన కోడలు.. ఎక్కడంటే..!




ముంబై: దేశంలోని ప్రముఖ లోక్ సభ స్థానాల్లో 'బారామతి' ఒకటి. ఈ స్థానం నుంచి గతంలో ప్రాతినిధ్యం వహించారు. సీనియర్ రాజకీయవేత్త, ఎన్సీపీ వ్యవస్థాపకుడు శరద్ పవార్.. ప్రస్తుతం ఆయన కూతురు సుప్రియా సూలే ఈ స్థానం ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఈ దఫా 'బారామతి'లో 'పవార్' వారసత్వం కోసం పోరాటం సాగుతున్నది. బాబాయి శరద్ పవార్ తో విభేదించి మహారాష్ట్రలోని బీజేపీ-శివసేన (ఏక్ నాథ్ షిండే) సర్కార్ లో చేరిన ఎన్సీపీ నేత అజిత్ పవార్ సతీమణి సునేత్ర పవార్ పోటీలో ఉన్నారు. వదిన (సునేత్ర), మరదలు (సుప్రియా సూలే) మధ్య జరుగుతున్న పోరాటం మరాఠీ ప్రజలందరినీ ఆకర్షిస్తున్నది. ఈ క్రమంలో తన సతీమణికి 'పవార్ కార్డ్'పై ఓటేసి పార్లమెంటుకు పంపాలని మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రజలను అభ్యర్థించారు.

# యూపీ వద్దని ఎందుకు పారిపోతున్నావ్, రాహుల్?




"రాజకీయ వాదులు మాట్లాడితే జవాబు చెబుతాం, కన్సల్టెంట్ల మాటలకు చెప్పేదేముంటుంది?" అంటోంది కాంగ్రెస్. తాజాగా ప్రశాంత్ కిశోర్ (పీకే) లోక్‌సభ ఎన్నికల ఫలితాల మీద చెప్పిన అంచనాలను, పనిలో పనిగా కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీకి చేసిన వడ్డింపులను కాంగ్రెస్ ప్రతినిధి ఆ విధంగా తేలికగా తీసిపారేశారు. ఎవరు చెప్పారన్న దాన్ని పక్కకు పెట్టి, ఏమి చెప్పారన్నదాన్ని పరిశీలనకు తీసుకుంటే తప్పేమీ లేదు. 'వినదగు నెవ్వరు చెప్పిన' అన్న సుభాషితం కాంగ్రెస్ నాయకత్వానికి పరిచయమెూ లేదో తెలియదు. రాజకీయాలలో వృత్తి వ్యూహనిపుణుల ఉనికి మీద, ఎవరు ఎక్కువ కిరాయి ఇస్తే, వారి గెలుపు కోసం పనిచేయడం మీద ఎవరికీ గౌరవం ఉండనక్కరలేదు కానీ, ఆ తరహా పనిమంతులు రంగంలో స్థిరపడ్డారని, కొనసాగుతారని గుర్తించాలి. అమెరికా అధ్యక్ష ఎన్నికలలో, పార్టీ అభ్యర్థిత్వ పోటీల దగ్గర నుంచి వేషం, భాష, అన్నిటికీ ఈ తరహా నిపుణులే ఎప్పటినుంచో దర్శకత్వం వహిస్తున్నారు. క్షేత్రస్థాయి నుంచి రాజకీయాలలో తలమునకలై పనిచేసేవారి కంటె ఈ సర్వేయర్లకు, సెఫాలజిస్టులకు, టాక్టీషియన్లకు ఎక్కువ తెలుసునా అన్న ప్రశ్నలో కొంత న్యాయముంది కానీ పూర్తి ఆచరణాత్మకత లేదు. ప్రశాంత్ కిశోర్ విజయాలు ఎన్ని ఉన్నా, 2014లో మోదీని అధికారానికి తెచ్చిన ప్రచార నిర్వహణ వాటన్నిటిలో కలికితురాయి. నిజానికి, భారతీయ జనతాపార్టీకి వెనుక ఉన్న రకరకాల బలాలను దృష్టిలో పెట్టుకుంటే, బయటినుంచి సలహాదారులు ఇమడడం, విజయవంతంగా పనిచేయడం ఎంతో కష్టం. ఇప్పుడు, కన్సల్టంట్ల మాటలను పట్టించుకోనక్కరలేదంటున్న కాంగ్రెస్ పార్టీ కూడా ప్రశాంత్ కిశోర్ సేవలను కొనుగోలు చేసింది. ఇండియా కూటమిలో భాగమైన ఆప్, డిఎంకె, టిఎంసి పార్టీలు కూడా పీకే సేవలు తీసుకున్నాయి. ఆయనతోనే పనిచేసి బయటకు వచ్చిన సునీల్ కనుగోలు అనే మరో వృత్తి వ్యూహనిపుణుడి సేవలను కూడా కాంగ్రెస్ పార్టీ కర్ణాటకలోను, తెలంగాణలోను వినియోగించుకుని, విజయవంతమైన ఫలితాలను సాధించింది. మధ్యప్రదేశ్‌లోను, రాజస్థాన్‌లోను తలపండిన కాంగ్రెస్ నాయకులకు ఈ సునీల్ వ్యూహం మేరకు పనిచేయడం రుచించలేదని, అందువల్ల ఆ రెండు రాష్ట్రాలకు వృత్తినిపుణత అందుబాటులోకి రాలేదని విన్నాము. అక్కడ వచ్చిన ఫలితాలేమో ప్రతికూలంగా ఉన్నాయి. 2017లో పంజాబ్‌లో ఫలితమిచ్చిన ప్రశాంత్ కిశోర్ నైపుణ్యం, ఉత్తరప్రదేశ్‌లోను, ఉత్తరాఖండ్‌లోను పనికిరాలేదు. ఆ తరువాత కొంతకాలం ఆయన సొంత రాజకీయాల అన్వేషణ ప్రారంభించి భంగపడ్డారు. రాష్ట్రాల వారీగా కాంగ్రెస్‌ను గెలిపించడం కంటె, ఆ పార్టీని పునాదుల నుంచి పునర్నిర్మించడమే ఉత్తమం అని భావించి, 2024 ఎన్నికలనాటికి అనుసరించవలసిన ఒక వ్యూహాన్ని పీకే నిర్మించారు. కాంగ్రెస్ పెద్దలు ఆ ప్రెజంటేషన్‌ను ఆసక్తిగా తిలకించారు. కలసి పనిచేద్దామని చెప్పారు. గ్రాండ్ ఓల్డ్ పార్టీ కదా, కాంగ్రెస్‌లో నిర్ణయాలు ఒక పట్టాన తెమలవు. కార్పొరేట్ సంస్థలలో మాదిరి వేగంగా తేల్చేయడం కుదరదు. ప్రశాంత్ కిశోర్‌ను ఏదో ఒక ఉన్నతస్థాయి బృందంలో సభ్యుడిని చేసి, సేవలను పొందాలనుకున్నారు. నిజానికి, ఆయన పార్టీలో భాగమై పార్టీకి అంకితమై పనిచేద్దామనుకున్నారు. కాంగ్రెస్ తనకు పెద్ద పదవి ఇచ్చి నెత్తి మీద కూర్చోబెట్టుకుంటుందని ఆశించారు. అది కుదరలేదు. నా సంగతి వదిలేయండి, నేను చెప్పిన సలహాలనన్నా పాటించండి అని పీకే గంభీరంగా చెప్పి వెనక్కి వచ్చేశారు. 2024 ఎన్నికల్లో కూడా ఓడిపోతే గనుక, ఇక మీరు కొంతకాలం తప్పుకుని వేరేవారికి నాయకత్వం అప్పగించండి, అని రాహుల్ గాంధీని ఉద్దేశించి ప్రశాంత్ కిశోర్ ఇచ్చిన సూచన, కాంగ్రెస్ పార్టీకి ఉక్రోషం తెప్పించి ఉంటుంది. పేరుకు ఖర్గేయే కాంగ్రెస్ అధ్యక్షులు, కానీ, వ్యవహారమంతా రాహుల్ గాంధీ చేతిమీదే నడుస్తోంది కదా అని పీకే అన్న మాటలో అసత్యం లేదు. దిద్దుకోవాలంటే ఎవరో ఒకరు ఆ మాట అనాలి కదా? యూపీలో పోటీచేయకుండా పారిపోయి, వైనాడ్‌లో యుద్ధం చేస్తే ఏమి ఉపయోగం? ఉత్తరప్రదేశ్, బిహార్, మధ్యప్రదేశ్ వదిలేసి, మణిపూర్, మేఘాలయ తిరుగుతావేమిటి? గడచిన ఐదేళ్లలో మోదీ తమిళనాడుకు ఎన్నిసార్లు వెళ్లాడో చూశావా? నీకు ఎందుకు పట్టుదల లేదు?.. ఇటువంటి ప్రశ్నలన్నీ రాహుల్‌కు, కాంగ్రెస్‌కు గురిపెట్టి పీకే చికాకు పెట్టారు. తన మాట వినలేదని, తనకు పెద్దపీట వేయలేదని ప్రశాంత్ కిశోర్‌కు కొంత కోపం కూడా ఉండి ఉండవచ్చు. కానీ, ఆయన చెబుతున్నవి ఆలోచించదగ్గవే. గడచిన రెండు ఎన్నికలలో ఏయే రాష్ట్రాలలో బీజేపీ విజయాలు సాధించలేకపోయిందో, ఆ తరువాత వాటి మీద బీజేపీ ప్రత్యేకంగా దృష్టి పెట్టి పనిచేస్తూ వచ్చింది. దక్షిణ, తూర్పు రాష్ట్రాలలో ఉండిన ప్రతికూల పరిస్థితులను చాలా వరకు బీజేపీ అధిగమించగలుగుతుందని పీకే అంటున్నారు. 2019 ఎన్నికలలో ఉత్తర, మధ్య, పశ్చిమ భారతాలలో పతాక స్థాయి విజయాలను పొందిన బీజేపీ, ఈ సారి వాటిలో తరుగునే తప్ప, మరింత పెరుగుదలను ఆశించలేదు. అక్కడ ఏర్పడే అవకాశం ఉన్న కొరతను భర్తీ చేసుకోవడానికి సాంప్రదాయికంగా, తనకు అనువుగాకుండా ఉన్న దక్షిణ, తూర్పు రాష్ట్రాల మీద బీజేపీ ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. అది మంచి ఫలితాలు ఇవ్వబోతోందని ఆ వ్యూహనిపుణుడు అభిప్రాయపడుతున్నారు. తమిళనాడు, కేరళల్లో ఓటుశాతంలోను, తెలంగాణ, కర్ణాటక, ఒడిశా, బెంగాల్‌లలో సీట్లసంఖ్యలోను బీజేపీకి మంచి బలం సమకూరుతుందని, అది ఉత్తరాది నష్టాలకు పరిహారంగా పనికి వస్తుందని ప్రశాంత్ కిశోర్ అంటున్నారు. ఏపీలో ఎన్డీయేకు మంచి సానుకూలత ఉన్నదని అన్నారు. ఇంత చేసి కూడా బీజేపీకి 370 స్థానాలు రావడం కష్టమని తేల్చారు. కానీ, ఈ జోస్యాలు నిజమవుతాయని చెప్పలేమని, దక్షిణాదిలో బీజేపీకి కొంత ఓటు శాతం పెరగడమో, నామమాత్రంగా సీట్లు పెరగడమో జరగవచ్చును తప్ప, ఇప్పుడున్న స్థితి నుంచి ఆ పార్టీ పెద్దగా ఎగువకు వెళ్లజాలదని ఇతర పరిశీలనలు చెబుతున్నాయి. కీలకంగా చెబుతున్న ఈ ఏడు దక్షిణ, తూర్పు రాష్ట్రాలలో మొత్తం 192 లోక్‌సభ స్థానాలున్నాయి. వీటిలో 55 స్థానాలను మాత్రమే గత ఎన్నికలలో బీజేపీ గెలుచుకోగలిగింది. అందులో 25 కర్ణాటకలోనే లభించినవి. ఈ సారి కూడా ఆ స్థానాలలో గెలిచి, ఒడిశాలో బలం పెంచుకోగలిగితే, నామమాత్రపు ఎదుగుదల ఉంటుంది. బెంగాల్‌లో గతంలో కంటె ఎక్కువ సీట్లు వచ్చే అవకాశాన్ని అనేక క్షేత్రస్థాయి పరిశీలనలు అంగీకరించడం లేదు. మరి కాంగ్రెస్, హిందీ బెల్ట్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకునే ప్రయత్నం ఎందుకు చేయడం లేదు? గుజరాత్‌కు చెందిన నరేంద్రమోదీ 2014లోనే వారణాసిలో కూడా పోటీచేసినప్పుడు, తన సొంతరాష్ట్రంలో పోటీచేయడానికి రాహుల్ గాంధీకి కలుగుతున్న సంకోచం ఏమిటి? దక్షిణాది రాష్ట్రాలు అనువుగా ఉన్నాయని చెప్పి అక్కడే తలదాచుకుంటే, దేశనేత ఎట్లా అవుతారు? అసెంబ్లీ ఎన్నికలను గెలవడానికి సర్వశక్తులు ధారపోసిన కర్ణాటక కాంగ్రెస్, ఇప్పుడు లోక్‌సభ ఎన్నికలలో ఎందుకు చతికిలపడుతున్నట్టు కనిపిస్తోంది? అగ్రనాయకత్వం మాత్రం ఎందుకు కర్ణాటకను పట్టించుకోకుండా వదిలేస్తున్నది? కర్ణాటకలో గత ఎన్నికల్లో 28కి 27 సాధించిన బీజేపీ కూటమి, ఈసారి కూడా ఆ దరిదాపుల్లోనే గెలుపు సాధిస్తుందని అనుకుంటున్నారు. ముఖాముఖీ పోటీ ఉన్న చోట, గట్టి ప్రయత్నం చేస్తే, తన బలం పెరగడం, బీజేపీ బలం తగ్గడం అన్న రెండు ప్రయోజనాలు సిద్ధిస్తాయి. తెలంగాణలో బీజేపీ మొదటి లేదా రెండో స్థానంలో ఉంటుందని పీకే చెప్పిన మాటను ఇతర విశ్లేషకులు నిరాకరిస్తున్నారు. ఒకవేళ రెండో స్థానంలో వచ్చినా, అది కొన్ని జిల్లాలకే పరిమితం అని, తెలంగాణ అంతటికీ విస్తరించగల బలం ఆ పార్టీకి లేదని చెబుతున్నారు. ఇప్పటి వరకు అయితే, తెలంగాణలో లోక్‌సభ ఎన్నికల వాతావరణం ప్రాంతీయ అంశాల చుట్టూనే తిరుగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ పూర్తిస్థాయిలో ప్రచారంలోకి దిగినప్పుడు కానీ, స్పష్టత రాదు. ఎంతటి బలశాలి అయిన పార్టీ అయినా సరే, అజేయంమైనది కాదని, ఒడుపు తెలిసి పోరాడితే గెలవవచ్చునని ప్రశాంత్ కిశోర్ అంటారు.

# ఆర్అండ్‌బి స్థలంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి



**మంచిర్యాల :** జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి అడుగు ముం దుకు పడింది. ఒకే ప్రాంగణంలో 600 పడకల సామర్థ్యం తో ఆసుపత్రి నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కొక్కి రాల ప్రేంసాగర్‌రావు హామీ ఇచ్చారు. హైదరాబాద్‌కు చెందిన ఎస్ఎస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్ కన్సల్టెన్సీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ఇంజనీర్లు భూమి సర్వే చేపట్టారు. జిల్లా కేంద్రంలోని రోడ్లు, భవనాలశాఖకు చెందిన స్థలంలో 600 పడకల సామర్థ్యంతో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం చేపట్టనున్నారు. మాతా, శిశు సంరక్షణ కేంద్రానికి స్థలం కేటాయించగా అదే ప్రాంగణంలో ఇతర ఆసుపత్రుల సముదాయాన్ని నిర్మించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. మాతా, శిశు సంరక్షణ కేంద్రాన్ని ఆర్అండ్‌బి స్థలంలో నిర్మించాలని ప్రతిపాదించగా గోదావరి సమీపంలోని భూదాన్ యజ్ఞ బోర్డు భూముల్లోకి మార్చారు. అక్కడ రూ.17 కోట్ల అంచనాతో మాతా, శిశు సంరక్షణ కేంద్రం భవన నిర్మాణం చేపట్టగా 2022 మార్చి 4వ తేదీన అప్పటి రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ప్రారంభించారు. అయితే 2022 జూలై 13న సంభవించిన భారీ వరదల కారణంగా ఆస్పత్రి భవనం మొదటి అంతస్తు మేర నీట మునిగింది. ఐదారు రోజులు నీటిలోనే ఉండటంతో తాత్కాలికంగా పేషెంట్లను జిల్లా ఆస్పత్రి తరలించారు. మంత్రి ప్రారంభించిన మూడు నెలలకే నీట మునగగా, మరుసటి ఏడాది కూడా భవనం మళ్లీ వరదల కారణంగా నీట మునిగింది. దీంతో శాశ్వత పరిష్కారం చేపట్టాలనే నిర్ణయానికి వచ్చారు. ఇందులో భాగంగానే రోడ్లు, భవనాలశాఖ స్థలాన్ని ఎంపిక చేశారు.

# బీజేపీ దూకుడు.. ఆపరేషన్ లో కాంగ్రెస్





**హైదరాబాద్ :**త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో ఎంఐఎం పార్టీ సంగతి పక్కన పెడితే మిగతా మూడు పార్టీల్లో మూడు విభిన్నమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి.కేంద్రంలో హ్యాట్రిక్ విజయం సాధించాలనే ఉత్సాహంలో ఉన్న బీజేపీ శ్రేణులు గ్రేటర్ ప్రచార పర్వంలోనూ దూసుకెళ్తు మిగతా వారి కంటే ముందంజలో ఉన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చేవెళ్ల,సికింద్రబాద్,హైదరాబాద్ మరియు మల్కాజిగిరి లోక్ సభ స్థానాలకు అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించడంతో వారు ఇప్పటికే ప్రచారాలు ప్రారంభించారు. ప్రజలకు అందరి కంటే ముందే దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు.జాతీయ స్థాయిలో వెలిగిపోతున్న ప్రధాని మోడీ ప్రభను ప్రజలకు వివరిస్తూ దేశం కోసం చేసిన కార్యక్రమాలను ప్రజలకు చెబుతున్నారు.ప్రధాని మోడీ,కేంద్ర మంత్రి అమిత్ షా లు ఇప్పటికే ఓ రౌండ్ రాష్ట్రంలో పర్యటించగా......ఈనెల 13 తరువాత మరో దఫా పర్యటించనున్నారు. రాష్ట్రంలో డజన్ సీట్లు గెలుపు లక్ష్యంలో భాగంగా.....గ్రేటర్ పరిధిలోని ఆ నాలుగు సెగ్మెంట్లలో కనీసం మూడు స్థానాల్లో కాషాయ జెండా ఎగరు వేయాలని యోచిస్తోంది.నియోజకవర్గాల వారీగా బీజేపీ ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకసారి నోటిఫికేషన్ వెలువడ్డకా.....బీజేపీ దుకూడు మరింత పెంచనుందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బూటకపు గ్యారంటీ లంటూ అధికార కాంగ్రెస్ పై బీజేపీ విమర్శలు గుప్పిస్తుంది. ఇక బిఆర్ఎస్ హయంలో జరిగిన ఫోన్ ట్యాపింగ్ లను సైతం బీజేపీ అస్త్రంగా మలచుకొని గులాబీ నేతలు పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు.పాదయాత్రల తో ఇంటింటి ప్రచారం ఇప్పటికే ప్రారంభించింది.సాధారణ ప్రచారం కంటే సోషల్ మీడియా పవర్ ఎక్కువైనందున ప్రతి రోజూ తప్పనిసరిగా కొన్ని పోస్టులు ఉండేలా బీజేపీ సోషల్ మీడియా విభాగం చర్యలు తీసుకుంటుంది.హైదరాబాద్ పార్లమెంట్ లో వరుసగా నెగ్గుతూ వస్తున్న మజ్లిస్ పై పోటీకి హిందూ ధర్మ సంరక్షణ,సంఘ నేపథ్యం కంపెల్లి మాధవి లత ను బీజేపీ నిలబెట్టింది. ఇటీవలే " అప్ కి అదాలత్ " ఇంటర్వ్యూ లో ఆమె ఇచ్చిన సమాధానాలు అసాధారణమైనవని,తర్కంతో మాట్లాడడమే కాక దృఢమైన అంశాలు ప్రస్తావించారని స్వయన మోదీ )ఎక్స్ వేదికగా పోస్టు చేశారు. దీంతో ఆమె ఎవరో తెలుసుకోవాలన్న ఆసక్తి నగర ప్రజల్లో పెరిగింది.వివిధ అంశాల్లో బీజేపీ మిగతా పార్టీల కంటే కాస్త ముందజలో ఉందని చెప్పాలి.పదేళ్ల పాటు ఓ వెలుగు వెలిగిన బీఆర్ఎస్ పార్టీ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలు కావడం,పార్టీ దళపతి కేసీఆర్ కాలు విరగడం,ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ అవడం మరియు సంచలనం రేపుతున్న ఫోన్ ట్యాపింగ్,నేతల జంపింగ్ తదితర అంశాలు పార్టీని పార్టీ శ్రేణులను,కార్యకర్తలను కోలుకోకుండా చేస్తున్నాయి. ఇవన్ని కుట్రలు అని,రాజకీయ కక్ష సాధింపు చర్యలు అని కేటీఆర్ తిప్పి కొడుతున్న.....పార్టీ శ్రేణుల్లో మాత్రం నైరాశ్యం తగ్గడం లేదు.

# కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్ తొలగింపు....



**న్యూఢిల్లీ :** ఢిలీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ వ్యక్తిగత కార్యదర్శి వైభవ్ కుమార్‌ను విజిలెన్స్ డైరెక్టరేట్ విధుల నుండి తొలగించింది. తాత్కాలిక నియామకాలకు సంబంధించి కేంద్ర సివిల్ సర్వీస్ నిబంధనలను ఉల్లంఘించి వైభవ్ కుమార్‌ను నియమించారని విజిలెన్స్ డైరెక్టరేట్ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ తొలగింపు తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేశాడని వైభవ్ కుమార్‌పై 2007లో నోయిడా పోలీసులు కేసు నమోదు చేశారు. కేజ్రీవాల్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా నియమించే సమయంలో ఈ కేసు వివరాలను వెల్లడించలేదని విజిలెన్స్ విభాగం పేర్కొంది. లిక్కర్ పాలసీకి సంబంధించి ఈ నెల 8న ఇడి వైభవ్ కుమార్‌ను విచారించిన సంగతి తెలిసిందే. ఈ చర్యపై ఆప్ నేత జాస్మిన్ షా తీవ్రంగా మండిపడ్డారు. తప్పుడు కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అరెస్టు చేశారని, ఇప్పుడు ఆయన వ్యక్తిగత కార్యదర్శి సహా కేజ్రీవాల్ సిబ్బంది మొత్తాన్ని తొలగించే పని మొదలు పెట్టారని విమర్శించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యాన్ని కేంద్రం నిర్వీర్యం చేస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరో ఆప్ నేతపై వేటు వేసేందుకు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) సిద్ధమైంది. ఓఖ్లా ఎమ్మెల్యే అమానతుల్లా ఖాన్‌పై అరెస్ట్ వారెంట్ కోరుతూ ఇడి బుధవారం ఢిల్లీ కోర్టుకు వెళ్లింది. ఢిల్లీ వక్ఫ్ బోర్డ్ నియామకాల్లో అవకతవకలకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయనను విచారణ చేయాలని ఇడి కోరింది.

## స్కాన్ చేయండి..

## స్కామ్ చూడండి బిజెపికి వ్యతిరేకంగా తమిళనాడులో పోస్టర్లు




**చెన్నై :** తమిళనాడులో లోక్‌సభ ఎన్నికలు జరగటానికి కొన్ని రోజుల సమయమే ఉన్నది. షెడ్యూల్ ప్రకారం ఈనెల 19న అక్కడ రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ఎన్నికలు జరగనున్నాయి. తమిళనాడులో ఈ ఎన్నికలను కేంద్రంలోని అధికార బిజెపి చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకున్నది. అక్కడ బీజేపీకి వ్యతిరేకంగా పోస్టర్లు వెలిశాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం స్కామ్(కుంభకోణం)కు పాల్పడిందంటూ పలు ప్రదేశాల్లో కనిపించాయి. ఈ పోస్టర్లలో పైభాగంలో 'జీ పే' అని రాసి ఉన్నది. ప్రధాని మోడీ ఫొటోతో పాటు దానిపై ఒక క్యూఆర్ కోడ్ ఉన్నది. "స్కామ్ చూడటానికి స్కాన్ చేయండి" అని దానిపై రాసి ఉన్నది. ఆ పోస్టర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయగానే ఒక వీడియో ఓపెన్ అవుతున్నది. ఈ వీడియోలో ఒక వ్యక్తి.. ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బిజెపి అవినీతి గురించి, కాగ్ నివేదిక హైలెట్ చేసిన అవకతవకల గురించి వివరిస్తూ కనిపిస్తుంది. పలు మౌలిక సదుపాయాల ప్రాజెక్టులలో అవినీతి గురించి వివరించటమూ ఆ వీడియోలో ఉన్నది. బడా కార్పొరేట్లకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయల మేర రుణాలను రైటాఫ్ చేసిందని ఆ వీడియో వివరించింది. బిజెపిని తిరస్కరించి, ఇండియా బ్లాక్‌కు మద్దతు తెలపండి అని ఓటర్లను కోరటం అందులో కనిపించింది. తమిళనాడులోని మొత్తం 39 లోక్‌సభ స్థానాలకు ఈనెల 19న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికలకు ఒక వారం రోజుల సమయమే మిగిలి ఉండటం, బిజెపి కేంద్ర అధినాయకత్వం రాష్ట్రంలోని ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న తరుణంలో ఇలాంటి పోస్టర్లు తమిళనాడులో దర్శనమివ్వటం ఆ పార్టీకి ప్రతికూల అంశమేనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## ఐరాస కీలక సంస్థలకు భారత్ ఎన్నిక ...!




**న్యూయార్క్ :** ఐక్యరాజ్య సమితికి చెందిన అనేక కీలకమైన సంస్థలకు భారత్ ఎన్నికైంది. ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ మాదకద్రవ్యాల నియంత్రణా బోర్డు (ఐఎన్‌సిబి) కు మూడో పదవీ కాలానికి భారత్ నామినీ జగ్‌జిత్ పవాడియా అధిక ఓట్లతో తిరిగి ఎన్నికవడం ఇందులో ముఖ్య విజయం. 2025-2030 వరకు ఐదేళ్ళ పదవీకాలానికి రహస్య బ్యాలెట్ ద్వారా పవాడియా ఎన్నికయ్యారు. పోటీ ఎక్కువగా వున్న ఈ ఎన్నికలో పవాడియాకు అధిక సంఖ్యలో 41 ఓట్లు లభించడం విశేషం. రెండో స్థానంలో వచ్చిన అభ్యర్థికి 30ఓట్లు లభించాయి. ఐదు సీట్లకు గానూ 24మంది అభ్యర్థులు బరిలో వున్నారు. భారత్ అభ్యర్థిపై వుంచిన విశ్వాసానికి, విలువైన మద్దతును అందించినందుకు సభ్య దేశాలకు భారత్ కృతజ్ఞతలు తెలియచేసింది. ఈ మేరకు భారత్ శాశ్వత రాయబార కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. 1954లో జన్మించిన జగ్‌జిత్ పవాడియా భారత ప్రభుత్వంలో 35ఏళ్ళ పాటు వివిధ కీలక పదవులు నిర్వహించారు.

# ఇజ్రాయిల్ మరో దాష్టీకం



గాజాసిటీ: ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా హమాస్ రాజకీయ విభాగం అధిపతి ఇస్మాయిల్ హనియే ముగ్గురు కుమారులను, నలుగురు మనవళ్లను యూదు దురహంకార సైన్యం బుధవారం అమానుషంగా పొట్టనబెట్టుకుంది. నాజీలను తలపిస్తున్న ఇజ్రాయిల్ ఆర్మీ చర్యపె అంతర్జాతీయంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఈద్ సందర్భంగా గాజా సిటీని సందర్శించేందుకు హనీయే ముగ్గురు కుమారులు, నలుగురు మనవళ్లు కారులో వెళ్తుండగా ఇజ్రాయిల్ ఆర్మీ ఆ వాహనంపై బాంబులు వేసంది. ఈ దాడిలో కారు మొత్తం తునాతునకలైంది. అందులో ప్రయాణిస్తున్న వారంతా చనిపోయారు. ఇజ్రాయిల్ దుర్మార్గాన్ని పాలస్తీనా ఇస్లామిక్ జిహాద్, ముజాహిద్దీన్ మూవ్‌మెంట్, అన్సర్ అల్లా తదితర సంస్థలు తీవ్రంగా ఖండించాయి. నాజీ సేనల పిరికిపంద చర్యగా దీనిని అభివర్ణించాయి. దీనిపై హనీయే స్పందిస్తూ, తన పిల్లలను చంపడం వల్ల హమాస్ వైఖరిలో ఎలాంటి మార్పు ఉండబోదని అన్నారు. గాజా కోసం పోరాటంలో ఎంతో మంది రక్తతర్పణం చేస్తున్నారని, వారి రక్తం కన్నా తన పిల్లల రక్తం విలువ ఎక్కువేమీ కాదని అన్నారు. పాలస్తీనా పూర్తి స్వాతంత్ర్యం కోసం హమాస్ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. రఫాపై ఇజ్రాయిల్ దాడి మమ్మల్నేమీ భయపెట్టలేదని, దీనికి దీటుగా బదులిస్తామని హమాస్ నేత అన్నారు. హమాస్ నాయకుడి పిల్లలు, నలుగురు మనవళ్లను చంపిన పాశవిక చర్యకు బాధ్యత వహించకుండా తప్పించుకోవడానికి ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ప్రయత్నిస్తున్నారు. తనకు సమాచారం ఇవ్వకుండా సైన్యం ఈ ఆపరేషన్ నిర్వహించిందని ఆయన ఇజ్రాయెల్ మీడియాకు చెప్పారు. ఇస్మాయిల్ హనీయె అమీర్, మహ్మద్ అబెల్, హాజీమ్ హనీయేలను, వారి పిల్లలను లక్ష్యంగా చేసుకున్నారని వారు హమాస్ యోధులని హమాస్ పేర్కొంది.

## భారత్‌తో బంధం చాలా అవసరం..

# ఇండో-పసిఫిక్ సుస్థిరతపై అమెరికా

వాషింగ్టన్: భారత్‌తో బలమైన బంధం ప్రాముఖ్యతను అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ మరోసారి నొక్కిచెప్పారు. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో సుస్థిరతకు భారత్ చాలా అవసరమని ఉద్ఘాటించారు. అందుకనుగుణంగా ఇండియా సైనిక సామర్థ్యాన్ని బలోపేతం చేసేందుకు సహకారం అందించాలని సెనేట్ ఆర్మ్‌డ్ సర్వీసెస్ కమిటీకి వివరించారు. ఈ మేరకు కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలను వారి ముందుంచారు. ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న సహకారం గురించి కమిటీకి ఆస్టిన్ తెలిపారు. హిందూ మహా సముద్రంలో భద్రత కోసం సంయుక్త సైనిక విన్యాసాలు, కీలక సమాచార మార్పిడి సహా ఇతర కార్యకలాపాలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. దీంతో ఆస్ట్రేలియా, భారత్, జపాన్, అమెరికా కలిసి చేస్తున్న ప్రయత్నాలకు దన్ను లభిస్తోందన్నారు. స్వేచ్ఛాయుత ఇండో-పసిఫిక్ నిర్మాణానికి భారత్-అమెరికా మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం చాలా కీలకమని కమాండర్ అడ్మిరల్ జాన్ సి అక్విలినో సెనెట్ చట్టసభ్యులకు వివరించారు. ఈ మేరకు ఎయిర్ డొమైన్‌లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని విస్తరిస్తున్నట్లు తెలిపారు. రెండేళ్లకోసారి జరిగే ఏరో ఇండియాలో అమెరికా బీ-1బీ



బాంబర్ విమానాలు పాల్గొంటున్నట్లు పేర్కొన్నారు. ద్వైపాక్షిక వైమానిక విన్యాసాలు 'కోప్ ఇండియా'లోనూ అగ్రరాజ్యం భాగస్వామ్యమవుతోందని అక్విలినో వివరించారు. టైగర్ ట్రయంఫ్ పేరిట భారీ విన్యాసాలనూ చేపట్టినట్లు గుర్తుచేశారు. భారత షిప్‌యార్డుల్లో అమెరికా నౌకల మరమ్మతులు సహా హిందూ మహాసముద్రంలో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలనుకుంటున్నట్లు అక్విలినో చెప్పారు. 'లాజిస్టిక్స్ ఎక్స్ఛేంజ్ మెమొరాండం ఆఫ్ అగ్రిమెంట్' కింద వీటిని చేపట్టనున్నట్లు తెలిపారు.

# సిఎఎపై కాంగ్రెస్ మౌనం...!



**తిరువనంతపురం :** పౌరసత్వ సవరణ చట్టం (సిఎఎ)పై కాంగ్రెస్ తన ఎన్నికల మ్యానిఫెస్టోలో మౌనం వహించడాన్ని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. బిజెపి, సంఘపరివార్ ఆలోచనా తీరుకు కాంగ్రెస్ వైఖరి ఊతమిచ్చేదిగా ఉందన్నారు. సిఎఎను వ్యతిరేకిస్తూ వామపక్ష సంఘటనతో తొలుత చేతులు కలిపిన కాంగ్రెస్ కేరళ శాఖ తర్వాత జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు వెనకడుగు వేసిందని విజయన్ విమర్శించారు. అట్టింగాళ్‌లో సిపిఎం అభ్యర్థి వి.జారుకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో ఆయన మాట్లాడారు. సిఎఎపై కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ మౌనం పాటిస్తున్నారని, ఆ పార్టీ ఎన్నికల ప్రణాళికలో కూడా దీనిపై ఏమీ మాట్లాడలేదని అన్నారు. అమెరికాతో సహా పలు దేశాలు సిఎఎను విమర్శిస్తూ వ్యతిరేకిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం దీనిపై ఒక వైఖరి తీసుకోలేకపోతోందని విమర్శించారు. మాజీ మంత్రి, సిపిఐ(ఎం) అభ్యర్థి థామస్ ఇజాక్‌ను కెఐఐఎఫ్‌బి మసాలా బాండ్ కేసులో ఎందుకు ఇడి అరెస్టు చేయలేదని కాంగ్రెస్ ప్రశ్నిస్తోందన్నారు.

# గురివింద నీతిలా మోడీ అవినీతి!

బిజెపి నేతలు వల్లిస్తున్న నీతిసూక్తుల తీరు చూస్తుంటే 'ఎదుటివారికి చెప్పేటందుకే నీతులు' చందంగా వుంది. 'అవినీతిపరులు వుండాల్సింది జైల్లోనే' అని ఎన్నికల సభల్లో ప్రధాని పదేపదే చెబుతున్నారు. అదే నిజమైతే 'కరప్ట్ మోడీ.కామ్' వెబ్‌సైట్ ప్రకటించిన వంద కుంభకోణాల బిజెపి వివరాలు చూస్తే ఆ పార్టీ నేతల్లో అత్యధికమంది వుండాల్సింది జైళ్లలోనే. మోడీ పాలనా కాలంలో దేశంలో, బిజెపి పాలిత రాష్ట్రాల్లో జరిగిన అవినీతి కుంభకోణాలకు కాదేదీ అనర్హం అన్నట్లుగా దేశభద్రతకు సంబంధించిన ఆయుధాలు మొదలుకొని, ప్రజారోగ్యానికి అవసరమైన మందులు, పాఠశాలల్లో చిన్నపిల్లలకు ఇచ్చే చిక్కీల వరకు అవినీతిని సర్వవ్యాపితం చేశారు. ఇంతా చేసిన వీరే 370- 400 సీట్లు ఇవ్వాలని%ొా%పరీక్షలు రాయకుండానే నూరు మార్కులు కోరుకునే రౌడీ విద్యార్థి లాగా ఈ దేశ ప్రజలను డిమాండ్ చేస్తున్నారు. కరప్ట్ మోడీ.కామ్ వెబ్‌సైట్‌లో ఇంగ్లీషు అక్షర క్రమం 'ఎ' నుండి 'జెడ్' వరకు ఒక్కో అక్షరాన్ని క్లిక్ చేస్తే దానికి సంబంధించిన బిజెపి కుంభకోణాల జాబితా వస్తుంది. ఈ వెబ్‌సైట్ ప్రకటించిన వంద కుంభకోణాల్లో కొన్నింటిని పరిశీలిస్తే వీరి గురువింద గింజ నీతి అర్థమవుతుంది. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా డైరెక్టర్‌గా వున్న అహమ్మదాబాద్ జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులో పెద్దనోట్ల రద్దు సందర్భంగా కేవలం ఐదు రోజుల్లో రూ.745.58 కోట్ల పెద్ద నోట్లు జమ అయ్యాయి. దేశ బ్యాంకింగ్ చరిత్రలోనే ఇదో రికార్డు అవినీతి. మోడీ ప్రధాని అయిన తర్వాత అమిత్‌షా కుమారుడు జే షా కు చెందిన కంపెనీ టర్నోవర్ ఒక్క సంవత్సర కాలంలో 16 వేల రెట్లు పెరిగింది. కంపెనీ ఆదాయం కేవలం రూ.50,000 నుంచి ఒక్క ఏడాదిలోనే రూ.80,00,00,000కు పెరిగింది. ఇది ప్రపంచ ఎనిమిదో వింత! కేంద్ర హోంశాఖ సహాయమంత్రి కిరణ్ రిజిజు, అతని బంధువు-కాంట్రాక్టర్ గోబోరు రిజిజు నార్త్ ఈస్టర్న్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్‌లో భాగంగా రెండు ఆనకట్టల నిర్మాణంలో రూ.450 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు ఈ విద్యుత్ సంస్థ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ సతీష్ వర్మ నివేదికల్లో స్పష్టంగా పేర్కొ న్నారు. అయినా ఆయన కేంద్రమంత్రిగానే కొనసాగారు. కేంద్ర న్యాయశాఖ మంత్రి డి.వి.సదానందగౌడ కర్ణాటక ముఖ్యమంత్రిగా వున్నప్పుడు 2012 జనవరిలో మార్కెట్ ధర ఎకరం మూడు కోట్లు వున్న ప్రభుత్వ భూమిని ఎకరం కేవలం రూ.60 లక్షల చొప్పున పది ఎకరాలు ప్రైవేట్ వ్యక్తులకు అమ్మిన కుంభకోణంలో వున్నారు. ఇలా అనేకమంది కేంద్ర మంత్రుల అవినీతి భాగోతం ఈ వెబ్‌సైట్‌లో వుంది. దేశంలో ఆరు అంతర్జాతీయ విమానాశ్రయాల నిర్వహణను ప్రైవేటీకరించాలని బిజెపి ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు టెండర్లు పిలిచారు. ఆరింటిలో ఐదింటిని అదానీ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ దక్కించుకుంది. ఇప్పటి వరకు అదానీ గ్రూపుకు విమానాశ్రయాలు నిర్వహించిన అనుభవం ఏ మాత్రం లేకపోయినా దేశాధినేతల దీవెనలతో ఏకపక్షంగా ఆయన ఈ టెండర్ దక్కించుకోగలిగారు. అయితే కేరళలోని తిరువనంతపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రైవేటీకరించడాన్ని అక్కడ అధికారంలో వున్న వామపక్ష ప్రభుత్వం తీవ్రంగా వ్యతిరేకించింది. అయినా కేంద్ర బిజెపి ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాన్ని బేఖాతరు చేసి టెండర్ పిలిచింది. విమానాశ్రయ నిర్వహణకు ఒక్కో ప్రయాణికునికి రూ.168 ఇవ్వాలని అదానీ సంస్థ టెండర్ వేయగా, రూ.135కు మేమే నిర్వహించగలమని కేరళ రాష్ట్ర ప్రభుత్వం 'ఇండిస్టియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్' ద్వారా టెండర్‌లో పాల్గొన్నది. అయినా అదానీకే అప్పగించడం వెనుక కోట్ల అవినీతి, ఆశ్రిత పక్షపాతం వుంది. ప్రభుత్వ ప్రకటనలు దినపత్రికలకు, టీవీ ఛానళ్లకు ఇస్తారు. ఇందుకు భిన్నంగా మధ్యప్రదేశ్ బిజెపి ప్రభుత్వం రూ.14 కోట్లను ప్రకటనల పేరుతో వెబ్‌సైట్ పత్రికలకు ఇచ్చింది. ఈ డబ్బు పొందిన 234 వెబ్‌సైట్ పత్రికల అడ్రసే లేదు. ఒకవైపు పత్రికాస్వేచ్ఛను హరించివేస్తూ, మరోవైపు అక్రమంగా కోట్ల రూపాయలను పత్రికల పేరుతో కాజేశారు. బిజెపి ఎంపీ ఆర్.పి.శర్మ కుమార్తె అస్సాంలో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో అక్రమాలకు తెగబడ్డారు. పరీక్ష ప్రశ్నాపత్రాలు లీక్ కావడం ఇప్పటి వరకు విన్నాం. కానీ ఇక్కడి బిజెపి నేతలు డబ్బులు తీసుకుని జవాబు పత్రాలే సప్లయి చేసి కొత్త చరిత్ర సృష్టించారు. లక్షల రూపాయల విలువచేసే చదరపు గజం భూమిని కేవలం ఒక్క రూపాయి నుండి 32 రూపాయల చొప్పున 14,305 ఎకరాల భూమిని గుజరాత్‌లో అదానీ గ్రూపుకు బిజెపి ప్రభుత్వం కేటాయించింది. మధ్యప్రదేశ్‌లో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి బుందేల్‌ఖండ్ ప్యాకేజి కింద రూ.3,860 కోట్లను యుపిఎ ప్రభుత్వం విడుదల చేసింది. ఈ డబ్బుతో మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేశామని చెప్పిన బిజెపి రాష్ట్ర ప్రభుత్వం అదే పనుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వ నిధుల నుండి రూ. 2100 కోట్లు డ్రా చేసుకుని కుంభకోణానికి పాల్పడింది. రాజస్థాన్‌లో ప్రభుత్వ ఆరోగ్య బీమా కింద ప్రైవేట్ ఆసుపత్రులతో కుమ్మక్కయిన బిజెపి నేతలు వ్యాధులు, వైద్యం పేరుతో వేల కోట్ల రూపాయల క్లెయిమ్ చేసుకున్నారు. దీనిపై ఆ రాష్ట్ర బిజెపి ప్రభుత్వం కనీసం స్పందించలేదు. గుజరాత్ బిజెపి నేత నళిన్ కోటాడియా 'హవాలా' లావాదేవీల ద్వారా గుజరాత్ సిఐడి రిపోర్టు ప్రకారం రూ.5,000 కోట్లు(వాస్తవంగా రూ.88,000 కోట్లు) అక్రమ డబ్బును బిట్‌కాయిన్ (క్రిప్టో కరెన్సీ)ద్వారా మార్చాడు. ఈయన ప్రత్యక్షంగా బిజెపి కార్యక్రమాల్లో పాల్గొంటున్నా, పరారీలో వున్నట్లు పోలీసు రికార్డుల్లో వుండడం బిజెపి మాయాజాలం. గోవా ముఖ్యమంత్రిగా వున్న రోజుల్లో మనోహర్ పారికర్ తనకు సన్నిహితుడైన నీలేష్ అమోంకర్‌కు చెందిన పట్టో ప్లాజాలోని భవంతిని రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి రూ. 5,5,10,538 అద్దెకు తీసుకుంది. ఇది ఆ భూమి అమ్మకం ధర కంటే అధికం కావడం విశేషం. చత్తీస్‌గఢ్‌లో 2015-17 మధ్యకాలంలో 111 చిట్‌ఫండ్ కంపెనీల వల్ల 1,33,697 మంది వాటాదార్లు రూ. 484,39,18,122 మోసపోయారు.

# డయాబెటిక్ పేషెంట్లు ఈ డ్రింక్స్ తాగితే చాలా మంచిది?



డయాబెటిక్ పేషెంట్లు ఇప్పుడు చెప్పే టీలని తాగితే వారి ఆరోగ్యానికి మేలు కలుగుతుంది. తులసి టీలో యాంటీఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. రోగనిరోధక శక్తిని పెంచే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. తులసి ఆకులు హైపోగ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గిస్తుంది. దీని కోసం, ఒక కప్పు వేడి నీటిలో కొన్ని తులసి ఆకులను వేసి 5 నిమిషాలు మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత రుచి కోసం కొంచెం తేనె కలుపుకుని తాగేయొచ్చు. వాము జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. వాము టీ తయారు చేయడానికి ఒక గ్లాస్ నీటిలో పావు చెంచా వాము వేసి 5 నిమిషాలు మరిగించండి. కాస్త ఆ తర్వాత వడకట్టి తాగాలి. డయాబెటిక్ బాధితులకు మెంతి టీ మరొక గొప్ప ఎంపిక. మెంతులలో ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర శోషణను తగ్గిస్తుంది. మెంతి టీ చేయడానికి, ఒక కప్పు వేడి నీటిలో ఒక చెంచా మెంతులు వేసి 10 నిమిషాలు అలాగే పక్కన పెట్టి తాగేయండి. రుచి కోసం కావాలంటే మీరు నిమ్మరసం కూడా యాడ్ చేసుకోవచ్చు. దాల్చిన చెక్క టీ మధుమేహాన్ని నియంత్రించడంలో ఉత్తమమైనది. దాల్చినచెక్క రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడానికి, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. దాల్చిన చెక్క టీ చేయడానికి, ఒక కప్పు నీటిలో దాల్చిన చెక్క చిన్న ముక్క వేసి కాసేపు మరగనివ్వాలి. ఆ తర్వాత టీకి బదులుగా తాగేయాలి. ఇంకా అలాగే మధుమేహ వ్యాధిగ్రస్తులకు అత్యంత ఆరోగ్యకరమైన టీలలో గ్రీన్ టీ ఒకటి. గ్రీన్ టీలోని పాలీఫెనాల్స్ రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడతాయి. అంతే కాదు, గ్రీన్ టీలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. షుగర్ సమస్యలు ఉన్న వారు దూరంగా ఉండాల్సిన ఆహారాల్లో టీ కూడా ఒకటి. ఇందులో పాలు, పంచదార ఉన్నందున దీనిని నివారించడం మంచిదని చెబుతున్నారు. అయితే డయాబెటిక్ పేషెంట్లు పైన చెప్పిన టీలని తాగితే వారి ఆరోగ్యానికి ఖచ్చితంగా చాలా మేలు కలుగుతుంది. కాబట్టి వాటిని తాగండి. అయితే డాక్టర్ సలహా మేరకు మాత్రమే తాగండి.


# గుండె జబ్బులు జయించాలంటే ఈ పనులు చేయాల్సిందే.....!

ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా చాలామంది గుండె జబ్బులతో బాధపడుతున్నారు.. అయితే ఈ సమస్య ఒకప్పుడు వయసు పెరిగిన వారిలో మాత్రమే కనిపించేది కానీ ఇప్పుడు పాతికేళ్లు కూడా నిండని వారిలో కనిపిస్తూ అందరిని భయభ్రాంతులకు గురిచేస్తోంది..మరి గుండె సంబంధిత సమస్యల ద్వారా అకాల మరణం పొందుతున్న వారి సంఖ్య కూడా పెరిగిపోతోందని చెప్పవచ్చు. అయితే చాలా వరకు గుండె సమస్యలకు కారణం.. మారుతున్న జీవనశైలి.. తీసుకుంటున్న ఆహారంలో మార్పులే అని నిపుణులు చెబుతున్నారు. మరి ప్రతిరోజు ఈ పనులు చేస్తే మాత్రం గుండె జబ్బులను జయించవచ్చు అని కూడా నిపుణులు సూచిస్తున్నారు. ఇకపోతే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు పెరగడంతో పాటు వ్యాయామం తగ్గడం వంటి కారణాలవల్ల గుండెపోటు వస్తుందని.. రోజు రోజుకి పెరుగుతున్న గుండె సమస్యల నుంచి బయట పడాలంటే జీవనశైలి లో కచ్చితంగా కొన్నిరకాల మార్పులు చేసుకోవాలని నిపుణులు సైతం సూచిస్తున్నారు.. ఇక రోజువారి జీవితంలో మూడు రకాల పనులు చేస్తే గుండె సమస్యలు వచ్చే ప్రమాదం నుంచి బయట పడవచ్చుట..అవేమిటంటే గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నడక కీలకపాత్ర పోషిస్తుంది. కాబట్టి రోజులో కనీసం 30 నిమిషాలు వేగంగా నడవాలని.. వేగంగా నడవడం వల్ల కండరాలు బలంగా మారడమే కాకుండా గుండె రక్తాన్ని పంపు చేసే సామర్థ్యం కూడా పెరుగుతుందని సమాచారం.. అలాగే ప్రతిరోజు సూర్య నమస్కారాలను చేయడం అలవాటుగా మార్చుకోవాలని సూచిస్తున్నారు.. యోగాలో ఒక భాగం అయిన సూర్య నమస్కారం వల్ల మొత్తం 12 రకాల వ్యాయామాలు చేసినట్లు అవుతుంది.. ఉదయాన్నే మీరు కనీసం 20 నిమిషాలు ఈ ఆసనాలు వేయడానికి కేటాయిస్తే.. ఖచ్చితంగా గుండె, ఊపిరితిత్తులు బలోపేతం అయి గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి.. గుండె జబ్బులు రాకుండా ఉండాలి



అంటే సైకిల్ తొక్కడాన్ని అలవాటుగా చేసుకోవాలి. వారంలో నాలుగు నుంచి ఐదు రోజులైనా కనీసం రోజుకు 30 నిమిషాల పాటు సైకిల్ తొక్కడం అలవాటు చేసుకుంటే గుండె సంబంధిత సమస్యలు దూరం అవుతాయి.


# ఈ విషయాల గురించి డాక్టర్లు పేషెంట్లతో అసలు చెప్పరట...



ఆరోగ్యం పాడైతే వెంటనే డాక్టర్ వద్దకు వెళ్తుంటారు. వారు కూడా వ్యాధికి సంబంధించిన మందులు ఇస్తారు. అయితే చాలా మంది డాక్టర్లు మంచి ఆహారం తీసుకోండి అని సలహా ఇస్తారు. కానీ ఎలాంటి ఆహారం తీసుకోవాలి? ఎప్పుడు తీసుకోవాలి అంటూ కొన్ని విషయాల గురించి విడమర్చి చెప్పరు. అయితే కొన్ని విషయాలను పేషెంట్లకు డాక్టర్లు అసలు చెప్పరట. మరి ఆ విషయాలు ఏంటో తెలుసుకోండి. కొన్ని వ్యాధులకు మందులు మాత్రమే పరిష్కారం కాదట.. మందులు వేసుకున్నా ఆహారం కూడా సరిగ్గా తీసుకోవాలట. లేదంటే ఫలితం ఉండదు అని తెలుస్తుంది. షుగర్, పీసీఓఎస్, థైరాయిడ్, ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మందులతో పాటు ఆహారం ముఖ్యం. ఆ వ్యాధులకు కారణమయ్యే ఆహారాలను అసలు ముట్టుకోవద్దట. ఒకరికి విషం, మరొకరికి ఔషధం.. సన్నగా, ఎముకలు బయటకు కనిపించే శరీరం అంటే ఎక్టోమార్ఫ్ గల వారు ఎక్కువ పిండి పదార్థాలు, తక్కువ ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవాలి. తియ్యటి, పుల్లటి, ఉప్పు, మంచి కొవ్వులు ఉన్న ఆహారం తీసుకోవచ్చు. శరీరాన్ని బట్టి ఆహార అలవాట్లు ఉండాలట. ఎండోమార్ఫ్ అంటే స్థూలకాయం, కొవ్వు ఉండే శరీరం గల వారు తక్కువ పిండిపదార్థాలు, ప్రోటీన్లు ఉన్న ఆహారం తీసుకోవాట. మందులు బలమైనవే. కానీ వాటిని ఎంత కాలం వాడతారు, ఏ ఔషధాలతో కలిపి తీసుకుంటున్నారు? అనే విషయాలను బట్టి మంచి చెడులు ఉంటాయట. చాలా మందుల మీద ఎక్కువ కాలం వాడితే కాలేయానికి హానీ అని రాసి మరీ ఉంటుంది. పారాసిటామల్ వల్ల, గర్భనిరోధక మాత్రల వల్ల కొన్ని దుష్ప్రభావాలు కలుగుతాయి. అందుకే డాక్టర్ ను ఈ విషయం అడిగి తెలుసుకోవడం ముఖ్యం. మందులు వాడుతున్నప్పుడు ముఖ్యంగా ఆల్కహాల్, స్మోకింగ్ మానేయాలి. దీని వల్ల సమస్యలు మరింత పెరుగుతాయి.

సో డాక్టర్లు చెప్పని ఈ విషయాల గురించి మీరే అవగాహన పెంచుకోవాలి. షుగర్, పీసీఓఎస్, థైరాయిడ్, ఉదర సంబంధిత వ్యాధులతో బాధపడేవారికి మందులతో పాటు ఆహారం ముఖ్యం. ఆ వ్యాధులకు కారణమయ్యే ఆహారాలను అసలు ముట్టుకోవద్దట. ఒకరికి విషం, మరొకరికి ఔషధం.. సన్నగా, ఎముకలు బయటకు కనిపించే శరీరం అంటే ఎక్టోమార్ఫ్ గల వారు ఎక్కువ పిండి పదార్థాలు, తక్కువ ప్రోటీన్లు ఉండే ఆహారం తీసుకోవాలి.

# అందంతో అద్భుతం చేయాలా....



అమ్మాయిలు అందంగా,నిగారింపుగా ఉంటే చూడటానికి చాలా బాగుంటుంది. అందువల్లనే అమ్మాయిలు తమ ముఖ సౌందర్యాన్ని కాపాడుకోవడానికి ఎన్నో ప్రయోగాలు చేస్తుంటారు. అంతే కాకుండా మార్కెట్లో దొరికే క్రీమ్స్ వాడుతూ..తమ చర్మాన్ని పాడు చేసుకుంటారు. అయితే ఇంట్లోనే ఈ చిట్కాలు పాటిస్తే మెరిసే చర్మం మీ సొంతం అవుతుంది. అంతేకాకుండా,మెటిమలు కూడా ఉండవంట. కాగా, అది ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. కొబ్బరి నూనె ముఖ సౌందర్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషిస్తుందంట. కొబ్బరి నూనెలో ఆముదం మిక్స్ చేసి రోజూ ముఖానికి అప్లై చేయాలి. ఇలా చేయడం వలన ఫేస్ నీట్‌గా క్లీన్‌గా ఉంటుంది. వేసవి కాలంలో ముఖం జిడ్డుగా తయారవుతుంది. అయితే ఈ సమయంలో కొబ్బరి నూనెలో ఆముదం కలిపి రాత్రి సమయంలో ఫేస్‌కు అప్లైచేసి పడుకుంటే, చర్మం పై ఉన్న టాన్ తగ్గి, ఆరోగ్యంగా ఉంటుంది. అంతేకాకుండా తెల్లవారేసరికి అందంగా కనిపిస్తారంట. అలాగే కొబ్బరి నూనెలో ఆముదం కలిపి ఉదయం స్నానం చేసే ముందు ఫేస్‌కు అప్లై చేసి, 10 నిమిషాల తర్వాత స్నానం చేస్తే, మొటిమలు తొలగిపోతాయి.

# సమ్మర్ స్పెషల్ సీమచింతకాయలు...

సీమచింతతో ఆరోగ్య ప్రయోజనాలు అనేకం ఉన్నాయి. ముఖ్యంగా బరువు తగ్గాలనుకునేవారికి మంచి ప్రత్యామ్నాయం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. విటమిన్-సి సమృద్ధిగా ఉన్నందువల్ల సీమ చింతకాయ తింటే శరీరానికి అవసరమైన రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. ఇందులో విటమిన్, ఎ, బి, సిలతో పాటు మెగ్నీషియం, ఐరన్ ఇంకా ఇతర పోషకాలు పుష్కలంగా వుంటాయి. సీమ చింతలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. విటమిన్– సి, ఎ, పొటాషియం, ఐరన్ లాంటి అనేకానేక విటమిన్లు, మినరల్స్ ఇందులో ఉన్నాయి. ఇందులోని డైటరీ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. జ్ఞాపకశక్తిని పెంచి, ఏకాగ్రతను కలిగించే గుణం వీటిలో వున్నాయి. చీమ చింతకాయలను మధుమేహులు కూడా తగు మోతాదులో తింటే ఏమి కాదంటున్నారు నిపుణులు. సీమ చింతకాయలలో గ్లైసిమిక్ ఇండెక్స్ తక్కువ. కాబట్టి, రక్తంలో చక్కెర స్థాయులను త్వరగా పెంచదు. అలా డయాబెటిస్ ఉన్నవారికీ సీమచింత మంచి ఆహారమే. బరువు తగ్గాలనుకునేవారికి చీమచింతకాయలు




మంచి ఆహారం అంటున్నారు. చీమచింతలో క్యాల్షియం నిల్వలున్న కారణంగా ఎముక బలానికి ఉపయోగపడతాయి. మానసిక ఒత్తిడితో బాధపడేవారికి చీమ చింతకాయలు ఔషధంలా పనిచేస్తాయి. మోతాదుకి మించి వీటిని తింటే జీర్ణ సమస్యలు తలెత్తవచ్చు. సీమ చింతకాయలో విటమిన్–ఎ ఉంటుంది. దీంతో కంటిచూపు మెరుగ్గా ఉండేలా చూస్తుంది. కేలరీలు తక్కువ, ఫైబర్ ఎక్కువ.

# పాలకూరతో ఆరోగ్యం.. రోజూ తింటే జరిగేది ఇదే!



ఆకు కూరలు అంటే చాలా మందికి ఇష్టం ఉంటుంది. ముఖ్యంగా చాలా మంది పాలకూరను ఎంతో ఇష్టంగా తింటుంటారు. ఎందుకంటే దీనిలో పోషకాలు ఎక్కువగా ఉంటాయి. పాలకూరలో విటమిన్ ఏ, సి,కె తో పాటు ఐరన్ , మెగ్నీషియం, పొటాషియం ఉన్నాయి. అందు వలన దీనిని క్రమం తప్పకుండా తినడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయంట. అవి ఏంటో ఇప్పుడు చూద్దాం. పాల కూరను ప్రతి రోజూ మన ఆహారంలో చేర్చుకోవడం వలన జీర్ణవ్యవస్థ మెరుగు పడటమే కాకుండా మలబద్ధకం సమస్య నుంచి బయటపడుతాము. అలాగే ప్రతిరోజు పాలకూరను క్రమం తప్పకుండా తినడం ద్వారా కిడ్నీ సమస్యలు దరి చేరవు. పాలకూరలో ఐరన్ చాలా ఎక్కువగా ఉంటుంది. అందువలన ఈ సమస్యతో బాధపడే వారు ప్రతి రోజూ పాల కూరను తినడం వలన ఐరన్ లోపం రాకుండా చూసుకోవచ్చు. అంతే కాకుండా పాలకూర రక్తపోటును నియంత్రించి గుండె జబ్బులను రాకుండా ఆపుతుంది. పాలకూరలో ఉండే విటమిన్ కె ఎముకల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది. చర్మం నిగారింపులో కూడా పాలకూర ముఖ్య పాత్రపోషిస్తుంది.

# లవంగాలు తింటున్నారా..!



లవంగాలు తినడం చాలా మందికి అలవాటు. ఏదైనా తిన్న వెంటనే మౌత్ ఫ్రెషనర్‌గా కూడా చాలా మంది లవంగాలు తింటుంటారు. కొందరు ఆరోగ్యానికి మంచిదని తింటారు. అయితే లవంగాలు ఆరోగ్యానికి మంచిదే అయినా.. ఈ తప్పులు చేయొద్దని అంటున్నారు ఆరోగ్య నిపుణులు.. అవేంటో తెలుసుకుందాం. ఇక లవంగాలు తినడం వలన లైంగిక సామర్థ్యం పెరుగుతుందని ఆరోగ్య నిపుణలు పేర్కొంటారు. అంటు వ్యాధులు, కాలేయ సమస్య రక్తంలో చక్కెర నియంత్రణకు లవంగం చాలా మంచిది అంటారు. లవంగాలు వేడిచేస్తాయనే ఉద్దేశంతో రోజూ వాడం. మసాలా కర్రీలు వండుకునేప్పుడు వాడుతుంటాం. కానీ లవంగాల్లో బయోయాక్టివ్ గుణాలున్నాయి. అందువల్ల వీటిని రోజు వాడాలని సూచిస్తారు. లవంగాల్లో యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్, ఫెనోలిక్ గుణాలు ఉంటాయి. సీ విటమిన్ కూడా ఉంటుంది. ఇవి మన శరీరంలోని విష వ్యర్థాలు తిలగిస్తాయి. ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకుంటాయి. లవంగాల్లో యూజెనాల్ అనే తైలం ఉంటుంది. ఇది శరీరంలోని వేడిని తగ్గిస్తుంది. కీళ్ల నొప్పులతో బాధపడేవారు రెగ్యులర్‌గా లవంగాలు వాడడం వలన ఉపశమనం కలుగుతుంది. పేస్టుల తయారీలో లవంగాలను వాడడం యాడ్స్‌లో చూస్తుంటాం. గర్భిణులు, చిన్నారులు లవంగాలు తినకపోవడం చాలా మంచింది. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు లవంగాలు వాడుకోవాలి. లేదంటే సమస్య తీవ్రం అవుతుంది. రక్తస్రావం అయ్యే అవకాశం ఉన్నవారు కూడా లవంగాలను తినకూడదు. లివర్ సమస్యలు ఉన్నవారు కూడా లవంగాలు తినకూడదు. లవంగాలు రోజూ తినడం మంచిదే అయినా అతిగా తింటే లేనిపోని సమస్యలు వస్తాయి. కాబట్టి లవంగాలు తినే విషయంలో జాగ్రత్తలు అవసరం. యూజెనాల్ తైలం యాంటిసెప్టిక్‌లా పనిచేసి చిగుళ్లను కాపాడుతుంది. నోట్లోని రకరకాల సమస్యలను పోగొడుతుంది. హానికర బ్యాక్టీరియాను చంపేస్తుంది. మన పొట్టలోపల అంతా క్లీన్ చేస్తాయి. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గ్యాస్, పొట్ట ఉబ్బరం, అజీర్తిని తగ్గిస్తాయి. జీర్ణరసాలు ఊరేలా చేస్తాయి. రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో లవంగాలు పనిచేస్తాయి. ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయి. అని కూడా అంటారు. టైప్–2 డయాబెటిస్ రాకుండా లవంగాలు పనిచేస్తాయి. లవంగాల్లో యూజెనాల్ అయిల్ బ్రెయిన్ కణాలకు టెన్షన్ తగ్గిస్తాయి. బ్రెయిన్ హీట్ ఎక్కకుండా చేస్తాయి. నాడీ సంబంధ సమస్యలు రాకుండా కాపాడతాయి. గర్భిణులు, చిన్నారులు లవంగాలు తినకపోవడం చాలా మంచింది. లేదంటే సైడ్ ఎఫెక్ట్స్ వస్తాయి. గ్యాస్ ట్రబుల్ సమస్య ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు లవంగాలు వాడుకోవాలి. లేదంటే సమస్య తీవ్రం అవుతుంది. రక్తస్రావం అయ్యే అవకాశం ఉన్నవారు కూడా లవంగాలను తినకూడదు. లివర్ సమస్యలు ఉన్నవారు కూడా లవంగాలు తినకూడదు. లవంగాలు రోజూ తినడం మంచిదే అయినా అతిగా తింటే లేనిపోని సమస్యలు వస్తాయి. కాబట్టి లవంగాలు తినే విషయంలో జాగ్రత్తలు అవసరం.



# అందుకే క్రేజ్..



సాయి పల్లవి ఎప్పుడు ఎక్కడ కనిపించినా కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తుంది. అదే ఆమెలోని ప్రత్యేకత. అందరిది ఒక దారి అయితే.. సాయి పల్లవిది ఇంకో దారి. డబ్బుల కోసం ఏ పని చేయదు. తనకు నచ్చితేనే చేస్తుంటుంది. అదే సాయి పల్లవికి ఇంతటి అభిమానాన్ని తెచ్చి పెట్టింది.

సినిమాల్లోకి హీరో, హీరోయిన్లు వస్తుంటారు వెళ్తుంటారు. హీరోలు ఎక్కువ కాలం సిల్వర్ స్క్రీన్‌ను ఏలుతుంటారు. ఆరు పదుల వయసు వచ్చినా కూడా హీరోల స్థాయి, ఇమేజ్, క్రేజ్ ఏ మాత్రం తగ్గదు. కానీ హీరోయిన్లకు అంత టైం ఉండదు. ఇప్పుడు వస్తున్న హీరోయిన్ల టైం అయితే మహా అంటే ఏడాది, రెండేళ్లు. అంతకు మించి స్టార్డంను కాపాడుకోలేకపోతోన్నారు. ఒకప్పుడు త్రిష, శ్రియ వంటి వారు దశబ్దానికి పైగా తమ తమ క్రేజ్, ఫాలోయింగ్, స్టార్ స్టేటస్‌ను కాపాడుకుంటూ వచ్చారు. పూజా, రష్మిక గత మూడు నాలుగేళ్లుగా టాప్ పొజిషన్‌ను చూశారు. కానీ ఇప్పుడు వారికి కూడా అంత డిమాండ్ లేదు. అలా హీరోయిన్లు సీజన్లు మారినట్టుగా మారిపోతోంటారు. గతంలో కృతి శెట్టి ట్రెండ్ నడిచింది. ఇప్పుడు శ్రీలీల హవా నడుస్తోంది. కానీ ఎంత మంచి వచ్చినా, ఎంత మంది వెళ్లినా కొందరి పేర్లు ఎప్పటికీ గుర్తుంటాయి. వారు వేసిన ముద్ర ఎప్పటికీ అలానే ఉంటుంది. సావిత్ర, సౌందర్య, సాయి పల్లవి అనే రేంజ్‌కి సాయి పల్లవి వెళ్లిపోయింది. సాయి పల్లవి సినిమాలు చేసినా, చేయకపోయినా ఆమె మీద ప్రేక్షకులకుండే ప్రేమ, గౌరవం మాత్రం తగ్గదు.

హీరోయిన్లు అలాంటి ప్రేమను, గౌరవాన్ని సంపాదించుకోవడం అంత సులభమైన పని కాదు. డబ్బే పరమావధిగా వచ్చేవాళ్లు, డబ్బు కోసమే సినిమాలు చేసేవాళ్లు, తమకంటూ ఓ ఆత్మ గౌరవాన్ని నిలుపుకోలేని వాళ్లకు అలాంటి ఓ రెస్పెక్ట్ రాదు. సాయి పల్లవి డబ్బుకు అతీతం. డబ్బు కోసం సినిమాలు చేయదు. నటన అంటే ఇష్టం కాబట్టి, తన పాత్రకు ప్రాధాన్యం ఉంటేనే సినిమాలు చేస్తుంది. కోట్లు కుమ్మరించినా వాణిజ్య ప్రకటనలకు ఒప్పుకోదు. ఎంత డబ్బు ఇచ్చినా హద్దు దాటే సీన్లకు అంగీకరించదు. సాయి పల్లవికి ఈ గుణాలే అభిమానులు గుండెల్లో చోటు దక్కించుకునేలా చేశాయి.

ఇక న్యూ ఇయర్ వచ్చిందంటే పార్టీలు, పబ్బులు, వెకేషన్లంటూ ఫారిన్ దేశాలకు తిరిగే టైపు అసలే కాదు. న్యూఇయర్ అంటే చీరకట్టుతో చక్కగా రెడీ అవ్వడం, గుడికి వెళ్లడం వంటివి చేస్తుంటుంది సాయి పల్లివి. గత ఏడాది న్యూ ఇయర్ స్పెషల్‌గా సాయి పల్లవి వీడియో ఒకటి చక్కర్లు కొట్టింది. అందరితో పాటు కూర్చుని ధ్యానం, యోగా, పూజలు అంటూ పాల్గొంది. ఇక ఇప్పుడు ఇంట్లోనే ఇలా చెల్లితో టైం గడిపినట్టుగా ఉంది. సాయి పల్లవితో ఆమె సోదరి పూజా కన్నన్ ఇలా చీరకట్టుతో కనిపించి న్యూ ఇయర్‌ను మరింత అందంగా మలిచింది. ప్రస్తుతం సాయి పల్లవి తెలుగులో నాగ చైతన్యతో తండేల్, తమిళంలో శివ కార్తికేయన్‌తో ఓ సినిమా చేస్తోంది.

# 'గేమ్ చేంజర్' పని పట్టనున్న శంకర్!



ఇండియన్ 2 మూవీ షూటింగ్‌ను శంకర్ కంప్లీట్ చేసినట్టుగా తెలుస్తోంది. ఇన్ని రోజులు రెండు చిత్రాలను సమాంతరంగా షూట్ చేస్తూ వస్తున్న శంకర్.. మొత్తానికి ఇండియన్ 2 చిత్రీకరణను పూర్తి చేసేశాడు. ఇకపై గేమ్ చేంజర్ మీదే తన ఫోకస్ పెట్టనున్నట్టుగా తెలుస్తోంది.

ఇండియన్ 2 సినిమా విషయంలో శంకర్‌కు ఎన్ని అడ్డంకులు వచ్చాయో అందరికీ తెలిసిందే. షూటింగ్‌లో ప్రమాదం జరగడం, టీం మెంబర్లు చనిపోవడంతో సినిమానే పక్కన పెట్టేశారు. ఆ తరువాత కమల్ హాసన్ సైతం వేరే ప్రాజెక్టుల మీద ఫోకస్ పెట్టాడు. విక్రమ్ తీశాడు. ఇక శంకర్ సైతం వేరే సినిమాల మీద దృష్టి పెట్టాడు. ఆ టైంలోనే రామ్ చరణ్‌తో గేమ్ చేంజర్ కథను పట్టాలెక్కించారు. కానీ మళ్లీ ఇండియన్ 2 లైన్లోకి వచ్చింది. దీంతో గేమ్ చేంజర్ కాస్త ముందుకు వెనక్కి అన్నట్టుగా వెళ్తోంది. మధ్యలో కమల్ హాసన్, రామ్ చరణ్‌ల మూవీలను సమాంతరంగా పూర్తి చేస్తూ వచ్చాడు శంకర్. నెలలో సగం రోజులు అటూ, సగం రోజులు ఇటూ అన్నట్టుగా శంకర్ ఫుల్ బిజీ అయ్యాడు. శంకర్ లేకుండా అసిస్టెంట్లతో షూటింగ్ చేస్తున్నాడనే విమర్శలు, రూమర్లు ఎప్పుడూ వస్తూనే ఉంటాయి. వాటిని చిత్రయూనిట్ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంటుంది. అయితే ఇప్పుడు శంకర్ తన ఇండియన్ 2 మూవీ షూటింగ్‌ను పూర్తి చేసినట్టుగా తెలుస్తోంది. ఇండియన్ 2 కాకుండా.. మూడో పార్టుకు సంబంధించిన షూటింగ్ కూడా జరిగినట్టుగా తెలుస్తోంది. ముందు రెండో పార్ట్‌ను రిలీజ్ చేసి ఆ తరువాత కాస్త గ్యాప్‌తో మూడో పార్ట్‌ను విడుదల చేస్తారని అప్పట్లో వార్తలు వచ్చాయి. అయితే ఇప్పుడు మాత్రం ఇండియన్ 2 షూట్ పూర్తయిందని చెబుతున్నారు. అయితే ఈ లాస్ట్ డే షూటింగ్‌కు శంకర్ రాలేదా? శంకర్ లేకుండానే షూటింగ్ చేశారా? అన్న అనుమానాలు తలెత్తుతున్నాయి. చివరి రోజు చిత్రయూనిట్‌తో కలిసి కమల్ హాసన్ ఫోటోకు పోజిచ్చాడు. కానీ ఈ ఫోటోల్లో మాత్రం శంకర్ కనిపించడం లేదేంటి? అని జనాలు వెతుకుతున్నారు. ఇక ఈ మూవీ షూటింగ్ పూర్తవ్వడంతో శంకర్ తన పూర్తి సమయాన్ని గేమ్ చేంజర్ కోసం వెచ్చించేలా ఉన్నాడు. గేమ్ చేంజర్ షూటింగ్ త్వరగా పూర్తయితే బుచ్చిబాబు ప్రాజెక్ట్‌ను ప్రారంభించాలని రామ్ చరణ్ వెయిట్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాదిలోనే బుచ్చిబాబు ప్రాజెక్ట్‌ను పూర్తి చేసేలా కనిపిస్త న్నారు. ఆర్డీ రెహమాన్‌తో మ్యూజిక్ సిట్టిం గ్స్ కూడా జరిగినట్టుగా సమాచారం. శంకర్ తీస్తోన్న గేమ్ చేంజర్‌లో సముద్రఖని, శ్రీకాంత్, అంజలి ఇలా చాలా మంది ముఖ్య పాత్రలను పోషిస్తున్న సంగతి తెలిసిందే. పుణె, అమృత్ సర్, రాజమండ్రి, వైజాగ్, హైద్రాబాద్ ఇలా పలు చోట్ల గేమ్ చేంజర్ షూటింగ్ చేసిన సంగతి తెలిసిందే. రామ్ చరణ్ ఇందులో మూడు విభిన్న గెటప్పుల్లో కనిపించబోతోన్నాడు. ఈ చిత్రం ఈ ఏడాది సెప్టెంబర్‌లో రిలీజ్ అయ్యేందుకు అవకాశాలున్నాయి.



# హైదరాబాద్ డీఎస్పీగా బెల్లంకొండ



ప్రస్తుతం సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో బెల్లంకొండ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. యాక్షన్ సినిమాలకు పెట్టింది పేరు టాలీవుడ్ యంగ్ హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్. అయితే హిందీలో ఛత్రపతి రీమేక్ చేయడం వల్ల ఆయన తెలుగు సినిమాలకు మూడేళ్ల బ్రేక్ వచ్చింది. ప్రస్తుతం సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో బెల్లంకొండ ఓ సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి స్పెషల్ అప్డేట్ వచ్చింది. బెల్లంకొండ సాయి శ్రీనివాస్ ఈ సినిమాలో హైదరాబాద్ నగర డీఎస్పీగా కనిపించనున్నారు. ఈ విషయాన్ని కాస్త వినూత్నంగా తెలిపింది చిత్రయూనిట్. ప్రజా ప్రయోజనాల కోసం ఓ నోటీసు జారీ చేశారు మేకర్స్. త్రివిక్రమ్.. మల్టీస్టారర్ ప్లానా? అందులో ఓ యంగ్ డైనమిక్ ఆఫీసర్ కు హైదరాబాద్ డీఎస్పీగా పోస్టింగ్ వచ్చినట్లు తెలిపారు. త్వరలోనే ఆయన బాధ్యతలు స్వీకరిస్తారని చెప్పారు. ఫ్యాన్స్ తో పాటు మీడియాకు నోటీస్ కాపీ ఇచ్చినట్లు చెప్పారు. దీంతో ఈ మూవీలో లాఠీ పట్టనున్న బెల్లంకొండ.. మాస్ యాక్షన్ తో అదరగొట్టనున్నారన్న మాట. సాగర్ కె. చంద్ర దర్శకత్వంలో యాక్షన్ ఎంటర్టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమాను 14 రీల్స్ ప్లస్ పతాకంపై రామ్ ఆచంట, గోపి ఆచంట నిర్మిస్తున్నారు. హీరోగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 10వ చిత్రమిది. అందుకే వర్కింగ్ టైటిల్‌తో చిత్రీకరిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్ అందిస్తున్నారు. విజయ్, వెంకట్, రియల్ సతీశ్ మాస్టర్లు యాక్షన్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. అయితే జనవరి 3వ తేదీ బెల్లంకొండ పుట్టినరోజు కనుక.. %బీూా%10 మూవీ యూనిట్ సాలిడ్ అప్డేట్ ఇవ్వనుంది. టైటిల్, హీరో ఫస్ట్ లుక్ రిలీజ్ చేయనుంది. ఈ మూవీకి టైసన్ నాయుడు అనే పేరు పెట్టనున్నట్లు తెలుస్తోంది. ఒకప్పుడు ఈ టైటిల్ దివంగత నటుడు శ్రీహరి సినిమాకు అనుకున్నారట. కానీ ఆ తర్వాత శేషాద్రి నాయుడు అని పెట్టినట్లు తెలిసింది. శ్రీహరిని హీరోగా చేసింది బెల్లంకొండ సురేశ్ అన్న విషయం తెలిసిందే. ఈ సినిమాతోపాటు బెల్లంకొండ... మున్నా దర్శకత్వంలో మరో మూవీ చేస్తున్నారు. సోషియో ఫాంటసీ జోనర్ లో రూపొందుతున్న ఆ సినిమాకు దేవుడే దిగి వచ్చినా టైటిల్ ఫిక్స్ చేసినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ టైటిల్ ను పవన్, సాయి ధరమ్ తేజ్ కాంబోలో రూపొందిన బ్రో మూవీకి అప్పుడు పెడదామను కున్నారట కానీ కుదరలేదట.

# శ్రద్ధా శ్రీనాథ్ ఎదపై టాటూ అర్థమిదేనట

కన్నడ బ్యూటీ అయిన శ్రద్ధా శ్రీనాథ్ తెలుగులో బాగానే పాపులర్ అయింది. అయితే శ్రద్ధా మాత్రం తనకు నచ్చిన, మెచ్చిన స్క్రిప్ట్‌లను మాత్రమే ఎంచుకుంటూ ఎంతో సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తూ వస్తోంది. ఈ సంక్రాంతికి సైంధవ్‌లో వెంకీమామతో కలిసి ప్రేక్షకులను పలకరించబోతోంది.

సైంధవ్ సినిమాతో వెంకటేష్ ఈ సారి సంక్రాంతి బరిలో సందడి చేయబోతోన్నాడు. వెంకీ మామ, శైలేష్ కొలను కలిసి చేసిన ఈ సైంధవ్‌లో పాప సెంటిమెంట్ హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. తండ్రీ కూతుళ్ల ఎమోషన్ ట్రాక్, అందులో వెంకీ మామ నటన అంటే ఎలా ఉంటుందో ఊహించుకోవచ్చు. ఇక శ్రద్దా శ్రీనాథ్ హీరోయిన్‌గా చాలా గ్యాప్ తరువాత కనిపిస్తోంది. జెర్సీ మంచి హిట్ అయినా, నటిగా గుర్తింపు వచ్చినా కూడా ఆమె మాత్రం చకచకా ప్రాజెక్టులు చేయడం లేదు. ఇదే విషయాన్ని తాజాగా శ్రద్దా శ్రీనాథ్ చెప్పేసింది. తాను ఏదో ఒక సినిమా చేసేయాలి.. డబ్బులు సంపాదించాలని తాను ఇండస్ట్రీలోకి రాలేదని అంటోంది. తాను నటిగా నిరూపించుకునే పాత్రలు లభించినప్పుడు, మంచి సినిమాలు మాత్రమే చేస్తానని చెప్పుకొచ్చింది. ఏదో ఒక సినిమా చేయాలనే ఉద్దేశం తనకు ఉండదట. ప్రేమ, బ్రేకప్ వంటి కాన్సెప్టులతో వచ్చే చిత్రాలు, ఆ జానర్లు అంటే తనకు చాలా ఇష్టమని చెప్పుకొచ్చింది. అందుకే శ్రద్దా శ్రీనాథ్ కృష్ణ అండ్ హిజ్ లీలా, జెర్సీ వంటి ఎమోషనల్ డ్రామాలను ఎంచుకుందన్న మాట. పా రంజిత్‌తో ఓ సినిమా చేయాలని తనకు ఉందని చెప్పుకొచ్చింది శ్రద్దా శ్రీనాథ్. తన టాటూని కూడా గమనిస్తున్నారా? వావ్ అంటూ శ్రద్దా శ్రీనాథ్ మురిసిపోయింది. ఆ టాటూకి లవ్ అని అర్థమంట. అది బీటల్స్ మ్యూజిక్ బ్రాండ్ లోగో అని చెప్పుకొచ్చింది. అది తన క్రష్. పద్దెనిమిదేళ్ల వయసులో అతడు క్రష్‌గా ఉండేవాడట. అతనే ఆ మ్యూజిక్ బ్యాండ్‌నే పరిచయం చేశాడట. అలా క్రష్‌నే టాటూగా వేయించుకుందట. క్రష్ మాత్రమే లవ్ కాదు.. క్రష్‌కి కూడా టాటూ వేయించుకుంటారా? అని యాంకర్ అడిగితే.. శ్రద్దా శ్రీనాథ్ నవ్వేసింది. కన్నడ యూటర్న్ మూవీలో శ్రద్దా శ్రీనాథ్ అద్భుతంగా నటించేసింది. తెలుగులోనూ ఒక వేళ సమంతకు కాకుండా తనకు ఆ పాత్ర ఇచ్చి ఉంటే.. ఇంకా బాగా నటించేదాన్నంటూ ఆ మధ్య శ్రద్దా శ్రీనాథ్ చెప్పిన మాటలు బాగానే వైరల్ అయ్యాయి.

# స్క్రీన్ షాట్ షేర్ చేసిన రవీంద్రన్






రాహుల్ రవీంద్రన్ నెట్టింట్లో ఫుల్ యాక్టివ్‌గా ఉంటాడు. ట్విట్టర్, ఇన్‌స్టాలో రాహుల్ రవీంద్రన్ ఎక్కువగా స్పందిస్తుంటాడు. తాజాగా నందినీ రెడ్డి చెప్పిన న్యూ ఇయర్ విషెస్ మీద రాహుల్ రవీంద్రన్ కౌంటర్ వేశాడు. అంతే కాకుండా వాట్సప్ స్క్రీన్ షాట్‌ని కూడా షేర్ చేశాడు. రాహుల్ రవీంద్రన్, నందినీ రెడ్డి ఇలా అంతా కూడా ఓ గ్యాంగ్ అన్న సంగతి తెలిసిందే. సమంత, చిన్మయి, రాహుల్ రవీంద్రన్, వెన్నెల కిషోర్, నందినీ రెడ్డి ఇలా వీరి గ్యాంగ్ చాలా పెద్దగానే ఉంటుంది. వీరంతా కలిసి బాగానే సందడి చేస్తుంటారు. ఇక తాజాగా న్యూ ఇయర్ సందర్భంగా నందినీ రెడ్డి చెప్పిన విషెస్‌కు రాహుల్ షాక్ అయ్యాడు. ఈ ఏడాది అయినా ఓ గర్ల్ ఫ్రెండ్‌ను సంపాదించుకో అన్నట్టుగా కౌంటర్లు వేసింది. ఏంటి ఇలా ఎవరైనా విషెస్ చెబుతారా? అంటూ రాహుల్ ఆశ్చర్యపోయాడు. ప్రస్తుతం వీరిద్దరి ట్వీట్ల ముచ్చట్లు వైరల్ అవుతున్నాయి.

న్యూ ఇయర్ సందర్భంగా రాహుల్‌కు నందినీ విషెస్ చెప్పింది. హ్యాపీ న్యూ ఇయర్ రాహులా.. ఈ ఏడాది అయినా నీకు అద్భుతమైన గర్ల్ ఫ్రెండ్ దొరకాలని కోరుకుంటున్నా.. నీ వైఫ్ కూడా నాకు తెలిసి ఇదే కోరుకుంటుంది.. ఆమె ఏమీ అనుకోదు..ఆమె కూడా అంగీకరిస్తుందిలే అంటూ మెసెజ్ పెట్టింది. వాట్సప్‌లో నందినీ పెట్టిన ఈ మెసెజ్‌ను స్క్రీన్ షాట్ తీసి ట్వీట్ వేశాడు. నందినీ తప్పా ఇంకెవ్వరూ ఇలా విషెస్ చెప్పలేరు అంటూ నవ్వేశాడు రాహుల్ రవీంద్రన్.

అయితే రాహుల్ రవీంద్రన్ పెట్టిన ఈ స్క్రీన్ షాట్‌లో జనాలు చాలానే గుర్తిస్తున్నారు. 1100కి పైగా మెసెజ్‌లు ఉన్నాయేంటి? బ్రో.. నువ్వు ఇంకా 4జీ వాడుతున్నావా? అంటూ ఇలా పలురకాలుగా ప్రశ్నలు వేస్తున్నారు. సెట్స్‌కు వెళ్తే.. ప్యాకప్ చెప్పిన తరువాతే మళ్లీ ఫోన్ వాడతాను అందుకే.. అలా చాలా మెసెజ్‌లు ఉండిపోయాయ్ అంటూ రాహుల్ క్లారిటీ ఇచ్చాడు. ఈ వాట్సప్ చాట్‌ను చిన్మయి చూస్తే ఎలా రియాక్ట్ అవుతుందో.. ఎంతకి తెగించార్రా అని అంటుందేమోనంటూ నెటిజన్లు ఫన్నీగా కామెంట్లు పెడుతున్నారు. చిన్మయి కాపురంలో చిచ్చు పెట్టాలని చూస్తున్నారా? అంటూ ఇంకొంత మంది కామెంట్లు పెడుతున్నారు. మొత్తానికి ఈ దర్శకులిద్దరి సంభాషణ మాత్రం నెట్టింట్లో బాగానే చర్చకు దారి తీస్తోంది. రాహుల్ ప్రస్తుతం రష్మికతో ది గర్ల్ ఫ్రెండ్ అనే సినిమాను తీస్తున్న సంగతి తెలిసిందే.

# మల్టీస్టారర్ ప్లానా?



అసలైతే అల్లు అర్జున్ త్రివిక్రమ్ మరొక సినిమా చేయబోతున్నట్లు అఫీషియల్ గా ఆ మధ్య క్లారిటీ అయితే వచ్చింది. మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ గుంటూరు కారం సినిమా తర్వాత ఎలాంటి సినిమా చేస్తాడా అని అందరూ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తూ ఉన్నారు. అసలైతే అల్లు అర్జున్ త్రివిక్రమ్ మరొక సినిమా చేయబోతున్నట్లు అఫీషియల్ గా ఆ మధ్య క్లారిటీ అయితే వచ్చింది. కానీ బన్నీ ప్రస్తుతం పుష్ప 2 సినిమాతో చాలా బిజీగా ఉన్నాడు. ఆ ప్రాజెక్టుకు ఆగస్టులో రాబోతున్న విషయం తెలిసిందే. ఇక త్రివిక్రమ్ బన్నీతో చేయబోయే ప్రాజెక్టుకు సంబంధించిన స్క్రిప్ట్ పనులను కూడా దాదాపు ఫినిష్ చేసుకున్నట్లుగా తెలుస్తోంది. మరోసారి హీరోతో కూర్చుని పూర్తిస్థాయిలో మరో ప్రణాళిక సిద్ధం చేసుకునే అవకాశం ఉంది. అయితే అల్లు అర్జున్ ఆగస్టు వరకు బిజీ కానున్నాడు ఇక త్రివిక్రమ్ గుంటూరు కారం మరో రెండు వారాల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఇప్పుడు గుంటూరు కారం తర్వాత త్రివిక్రమ్ బన్నీ కోసం 8 నెలలు ఎదురుచూస్తాడా లేదంటే ఈ గ్యాప్ లో ఏదైనా మరొక ప్రాజెక్టును తొందరగా ఫినిష్ చేస్తాడు అని సందేహాలు వస్తూ ఉన్నాయి. ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం అయితే ప్రముఖ హీరోలతో త్రివిక్రమ్ ఒక మల్టీ స్టార్ సినిమా చేసే అవకాశం ఉన్నట్లుగా టాక్ అయితే వినిపిస్తోంది. అది కూడా కామెడీ కంప్లీట్ ఫ్యామిలీ బ్యాక్ డ్రాప్ లో ఉంటుందట. మొన్నటి వరకు త్రివిక్రమ్ నాని కాంబో అంటూ రూమర్స్ సౌండ్ కాస్త ఎక్కువగానే వినిపించింది కానీ అందులో ఎలాంటి నిజం లేదని కూడా సన్నిహిత వర్గాల ద్వారా క్లారిటీ వచ్చేసింది. అయితే వెంకటేష్‌తో కూడా ఒక సినిమా అయితే చేయాల్సి ఉంది. పదేళ్ళ నుంచి ఈ కాంబినేషన్ లో సినిమా పట్టాలు ఎక్కడం లేదు. ఇక ఆయనతోపాటు మరొక హీరో రామ్ తో కూడా సినిమా చేస్తారు అని స్రవంతి రవి కిషోర్ కు ఎప్పుడో మాట ఇచ్చారు. బహుశా ఇద్దరితో మల్టీస్టారర్ ప్రాజెక్టు రావచ్చు అని టాక్ వినిపిస్తుంది. గతంలో రామ్ వెంకీ మసాలా అనే సినిమా చేశారు. ఇక రీసెంట్ గా వెంకటేష్ మెగాస్టార్ చిరంజీవితో మల్టీస్టారర్ సినిమా ఉంటుంది అని చెప్పడం కూడా ఈ కాంబోపై ఊహాగానాలకు తెరలేపింది.

# ఆదిలోనే హంసపాదు!



అటుపై ఇద్దరు కాంబినేషన్ లో భారీ ప్రయోగమే జరుగుతుందని ఆన్స్ సెట్స్ నుంచి లీకైంది. వెంకట్ ప్రభు దర్శకత్వంలో విజయ్ 68వ చిత్రం ప్రకటనతో అంచనాలు ఏ రేంజ్ కి వెళ్లాయో తెలిసిందే. అప్పటికే టాలీవుడ్ నాగచైతన్యకి వెంకట్ ప్రభు ఫ్లాప్ ఇచ్చినా..ఆయన గత విజయాలు.. విజయ్ ఇమేజ్ తో 68వ చిత్రంపై అంభిమానుల్లో అంచనాలు అమాంతం పెంచేసాయి. కస్టడీ ఇంపాక్ట్ విజయ్ పై ఏమాత్రం పడలేదు. అటుపై ఇద్దరు కాంబినేషన్ లో భారీ ప్రయోగమే జరుగుతుందని ఆన్స్ సెట్స్ నుంచి లీకైంది. ఇది భారీ ప్రయోగాత్మక చిత్రమని మరోసారి నెట్టింట గట్టిగానే ప్రచారం సాగింది. అంచనాలు రెట్టింపు అయ్యాయి. కానీ ఇవన్నీ పోస్టర్ చిత్రాలు చూస్తుంటే అంచనాలన్ని ఆవిరవుతున్నట్లే కనిపిస్తుంది. తాజాగా ఈ చిత్రం నుంచి మేకర్స్ న్యూ ఇయర్ సందర్భంగా నిన్న ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ పోస్టర్ చూసి అభిమానులు సహా అంతా షాక్ అయ్యారు. ఈ పోస్టర్ ఏంటి? ఇలా ఉంది? అనే చర్చకు తెర తీసింది. డిజైన్ చేసిన పోస్టరా? లేక ఏఐ టెక్నాలజీతో రూపొందించిందా? అన్న సందేహం మొదలైంది. విజయ్ డ్యూయల్ పోషిస్తున్నారు అన్నది ముందే తెలిసిన అంశం. కానీ ఈపోస్టర్ చూసిన తర్వాత రకరకాల సందేహాలు మొదలయ్యాయి. పోస్టర్ పై పెద్ద ఎత్తున ట్రోలింగ్ జరుగుతోంది. విజయ్ అభిమానుల్ని సైతం ఈ పోస్టర్ తీవ్ర నిరాశ పరిచింది. మాస్ హీరో నుంచి ఇలాంటి పోస్టర్ ఏమాత్రం ఊహించనదిగా భావిస్తున్నారు. ఒక రోల్ పై ప్రత్యేకంగా పనిగట్టుకుని మరీ ట్రోలింగ్ జరుగుతోంది. అందులో ఓ పాత్రని ఏదో కామిక్ గా చూపించినట్లు ఉందని అంటున్నారు. టైటిల్ కి ....పోస్టర్ కి ఏమాత్రం సంబంధం లేనట్లుగా ఉందంటున్నారు.


# లక్ అంటే కుర్ర హీరోదే



పెట్టిన కొత్తలో హీరోలకు మంచి కథలు దొరకడం అంత ఈజీ కాదు ఇండస్ట్రీలో అడుగు పెట్టిన కొత్తలో హీరోలకు మంచి కథలు దొరకడం అంత ఈజీ కాదు. కాన్సెప్ట్ ఓరియంటెడ్ కథలు, కమర్షియల్ కథలు ఎక్కువగా స్టార్ కిడ్స్ వద్దకు, స్టార్ ఫ్యామిలీ హీరోల వద్దకు వెళ్తూ ఉంటాయి. అలాంటిది తేజ సజ్జా ఇండస్ట్రీలో అడుగు పెట్టినప్పటి నుంచి కూడా మంచి కాన్సెప్ట్ కథలు దక్కించుకుంటూ ఉన్నాడు. జాంబీ రెడ్డి సినిమా కథ ఎంతటి వైవిధ్యభరితంగా ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఇప్పుడు అదే తరహా లో హనుమాన్ సినిమా కూడా ఉంటుదని అంటున్నారు. సూపర్ మ్యాన్ స్టోరీ అంటూ హనుమాన్ ను ప్రమోషన్ చేస్తున్నారు. ఈ సంక్రాంతికి తేజ హనుమాన్ తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇది అసలు మ్యాటర్ హనుమాన్ విడుదల అవ్వకుండానే మరో సూపర్ హీరో కాన్సెప్ట్ సినిమాను తేజ ఓకే చేశాడు.. ఆ సినిమా షూటింగ్ దాదాపుగా సగం పూర్తి అయిందని సమాచారం అందుతోంది. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో తేజ హీరోగా ఆ సూపర్ హీరో కథ సినిమా ఇప్పటికే ప్రారంభం అయింది. కార్తీక్ కి రవితేజ నుంచి ఈగల్ ఆఫర్ రావడంతో పాటు తేజ హనుమాన్ సినిమాను భారీ స్థాయిలో చేయాలనే ఉద్దేశ్యంతో ఆ సినిమాను పక్కన పెట్టడం జరిగింది.

# పొదుపు దెబ్బతింటోంది..

# ఇంటి బడ్జెట్‌లో సగానికిపైగా బయటి ఫుడ్‌కే ఖర్చు.. సంచలన నివేదికలు




ఈ రోజుల్లో పొదుపు చేసే కుటుంబాలు తగ్గిపోయాయి. చాలా మంది. చాలా మంది ఇంటి ఫుడ్ కంటే బయటి ఫుడ్‌పై ఆసక్తి చూపుతున్నారని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల, గణాంకాల మంత్రిత్వ శాఖ, సెక్యూరిటీలు కొన్ని డేటాను విడుదల చేశాయి. ఇది వ్యక్తుల అలవాట్ల గురించి మీకు తెలియజేస్తుంది. ఈ గణాంకాలు 10 సంవత్సరాల క్రితంతో పోలిస్తే, ప్రజల వంటలు తగ్గాయని, బయట ఆహారం లేదా ప్రాసెస్ చేసిన ఆహారంపై వారి ఖర్చు పెరిగిందని చూపిస్తున్నాయి. ఇది మరింత పెరిగే అవకాశం కూడా నివేదిక చెబుతోంది. ఇది మాత్రమే కాదు, దేశంలో స్విగ్గీ, జొమాటో వంటి ఫుడ్ డెలివరీ కంపెనీల సేవలు పెరగడం, జెప్టో, బ్లింక్‌ఇట్ వంటి ఈ-కామర్స్ సేవలకు ఆదరణ కారణంగా వీటిపై ప్రజల ఖర్చు పెరిగింది. ప్రజల జీవనశైలిలో మార్పు, ఆదాయం పెరగడం, ఆహారపు అలవాట్లలో మార్పు, న్యూక్లియర్ కుటుంబాల్లో పని చేసే దంపతులు ఇందుకు ప్రధాన కారణాలు. దేశంలోని పట్టణ ప్రాంతాల్లో ఆదాయ పిరమిడ్‌లో ఉన్నత స్థాయిలో నివసించే వ్యక్తుల ఇళ్లలో ఆహార బడ్జెట్‌లో సగానికి పైగా ప్యాకేజ్డ్ ఫుడ్, రెస్టారెంట్ ఫుడ్, ఫుడ్ డెలివరీ కోసం ఖర్చు చేస్తున్నారని నివేదికలు చెబుతున్నాయి. 10 సంవత్సరాల క్రితం ఈ వ్యయం 41.1 శాతం మాత్రమే. అదే విధంగా మధ్యతరగతి ప్రజలు తమ ఆహార బడ్జెట్‌లో దాదాపు 16 శాతం ప్రాసెస్ చేసిన ఆహారం కోసం ఖర్చు చేసేవారు. కాగా ఇప్పుడు ఈ వ్యయం 25 శాతం పెరిగింది. నివేదిక ప్రకారం.. 10 సంవత్సరాల క్రితంతో పోలిస్తే ఉప్పు, చక్కెర, కూరగాయలు, పప్పులు, ధాన్యాలపై ప్రజల ఖర్చు వారి కిరాణా బడ్జెట్‌లో తగ్గింది. ప్యాకేజ్డ్ ఫుడ్, పాలు, పాల ఉత్పత్తులు, పండ్లు, డ్రై ఫ్రూట్స్‌పై ఖర్చు పెరిగింది. ప్రజల పొదుపు దెబ్బతింటోంది ప్రజల ఈ ఖర్చు వారి పొదుపుపై ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా 30 ఏళ్ల లోపు తరం ఇప్పుడు దేశ ఆర్థిక వ్యవస్థను పొదుపు కాకుండా ఖర్చు చేసే ఆర్థిక వ్యవస్థగా మార్చుతోంది. దేశంలో పొదుపు ధోరణి బలహీనపడుతుందని అనేక గణాంకాలు కూడా నిరూపిస్తున్నాయి. మోతీలాల్ ఓస్వాల్ అధ్యయనం ప్రకారం, భారతదేశ మొత్తం ఆర్థిక పొదుపులు జిడిపిలో 5 శాతం స్థాయికి చేరుకున్నాయి.

# ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ప్రారంభించిన గోల్డ్‌మెడల్.....!



భారతదేశంలోని మొదటి మూడు ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాల తయారీ కంపెనీలలో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్, ఆంధ్రప్రదేశ్ లోని విజయవాడలో తమ కొత్త కార్పొరేట్ ఆఫీస్-కమ్ ఎక్స్‌క్లూజివ్ షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అత్యాధునిక కార్యాలయాన్ని గోల్డ్‌మెడల్ బ్రాండ్ అంబాసిడర్, జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ప్రారంభించారు. గోల్డ్‌మెడల్ బ్రాండ్‌కు విజయవాడ ఓ ప్రత్యేక స్థానం కలిగి ఉంది, ఎందుకంటే ఈ బ్రాండ్ చాలా కాలం క్రితం, అంటే, 1979లో ఎలక్ట్రికల్ ఉత్పత్తుల రిటైలర్‌గా విజయవాడలో పుట్టింది. విజయవాడ, ఈ బ్రాండ్‌కు జన్మస్థలం, దక్షిణాది మార్కెట్‌లలో బ్రాండ్ యొక్క విక్రయాలు, మార్కెటింగ్ ప్రయత్నాలను సమన్వయం చేస్తూ సంస్థ యొక్క దక్షిణ భారత ప్రధాన కార్యాలయం కూడా ఇక్కడే వుంది. విజయవాడలోని ప్రముఖ ప్రదేశమైన వన్ టౌన్‌లో ఉన్న ఈ కొత్త కార్యాలయంలో సిబ్బంది కోసం నాలుగు అంతస్తుల కార్యాలయ స్థలంతో పాటుగా దాని గ్రౌండ్, మొదటి అంతస్తులలో విశాలమైన షోరూమ్ ఉన్నాయి. ఈ అత్యాధునిక షోరూమ్ దాని విస్తృతమైన మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్, విద్యుత్ పొదుపు చేసే ఎల్ఈడి లైట్లు, అత్యున్నత నాణ్యమైన ఫ్యాన్‌లు, లీనమయ్యే మ్యూజిక్ ప్లేయర్‌లు, గోల్డ్‌మెడల్ నుండి మరిన్ని ఉత్పత్తులను ప్రదర్శిస్తుంది. 15,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలంగా నిర్మించబడిన ఈ ఆఫీస్-కమ్-షోరూమ్ సంస్థ యొక్క దక్షిణాది కార్యకలాపాలకు గుండెకాయ మాత్రమే కాదు, నిర్మాణ పరిశ్రమలోని వ్యక్తులకు గోల్డ్‌మెడల్ నుండి సరికొత్త ఆవిష్కరణలను చూసేందుకు ఒక సమావేశ కేంద్రంగా కూడా ఉంటుంది.

# ఈ మూడు ప్రభుత్వ పథకాలలో ఇన్వెస్ట్ చేస్తే డబ్బు రెట్టింపు




మీరు కూడా పెట్టుబడి నుండి రెట్టింపు లాభం పొందాలనుకుంటే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. వాస్తవానికి, మీరు మీ ఆర్థిక భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలనుకుంటే డబ్బును ఆదా చేయడం మాత్రమే కాదు, దాన్ని పెంచుకోవడం కూడా అంతే ముఖ్యం. చిన్న పొదుపు పథకం ఈ పనిలో మీకు సహాయం చేస్తుంది. మీరు మీ డబ్బును సురక్షితంగా పెంచుకోవడానికి పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం ఇలాంటి అనేక పథకాలను అమలు చేస్తుంది. మీరు కూడా పెట్టుబడి నుండి రెట్టింపు లాభం పొందాలనుకుంటే ఈ వార్త మీకు ఉపయోగకరంగా ఉంటుంది. వాస్తవానికి, మీరు మీ ఆర్థిక భవిష్యత్తును సురక్షితంగా ఉంచుకోవాలనుకుంటే డబ్బును ఆదా చేయడం మాత్రమే కాదు, దాన్ని పెంచుకోవడం కూడా అంతే ముఖ్యం. చిన్న పొదుపు పథకం ఈ పనిలో మీకు సహాయం చేస్తుంది. మీరు మీ డబ్బును సురక్షితంగా పెంచుకోవడానికి పెట్టుబడి పెట్టడం ద్వారా ప్రభుత్వం ఇలాంటి అనేక పథకాలను అమలు చేస్తుంది. ఈ రోజు 3 అటువంటి స్కీమ్‌ల గురించి తెలుసుకుందాం. ఇవి ఇటీవల పెట్టుబడిదారుల పెట్టుబడి మొత్తాన్ని రెట్టింపు చేశాయి. ఈ పథకం కింద ప్రస్తుతం ఏడాదికి 7.5 శాతం వడ్డీ ఇస్తోంది. ఈ స్కీలో డబ్బును పెట్టుబడి పెట్టడం ద్వారా మీరు దానిని కొన్ని సంవత్సరాలలో రెట్టింపు చేయవచ్చు. కిసాన్ వికాస్ పత్రలో కనీస పెట్టుబడి పరిమితి రూ. 1000. గరిష్టపెట్టుబడికి పరిమితి లేదు. ఇది ఏకమొత్తం పెట్టుబడి పథకం. అంటే ఒక్కసారి మాత్రమే డబ్బు పెట్టి వదిలేయవచ్చు. మీరు మళ్లీ మళ్లీ వాయిదాలలో డబ్బు జమ చేయాల్సిన అవసరం లేదు. మీరు పెట్టుబడి పెట్టిన మొత్తం కూడా పెరుగుతూనే ఉంటుంది. మీరు పెడుతున్న పెట్టుబడి 115 నెలల్లో రెట్టింపు అవుతుంది. 115 నెలలు అంటే 9 సంవత్సరాల 7 నెలలు. మీరు రూ. 5 లక్షలు పెట్టుబడి పెడితే, ఈ సమయం తర్వాత మీ మొత్తం రూ. 10 లక్షలకు పెరుగుతుంది. అయితే, మీరు రూ. 4 లక్షలు డిపాజిట్ చేస్తే ఈ మొత్తం రూ. 8 లక్షలకు పెరుగుతుంది. పీపీఎఫ్‌పై వడ్డీ రేట్లు 7.1 శాతం, పోస్టాఫీసు సేవింగ్స్ డిపాజిట్లపై 4 శాతంగా ఉంచారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ ప్రజలకు దీర్ఘకాలిక ఆర్థిక లక్ష్యాల కోసం పొదుపు చేయడంలో సహాయపడుతుంది. ఈ పథకం పన్ను ఆదాలో కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. ప్రస్తుతం పీపీఎఫ్‌లో 7.1 శాతం వడ్డీ ఇస్తోంది. అటువంటి పరిస్థితిలో 72 నియమం ప్రకారం, మీ డబ్బు రెట్టింపు కావడానికి 10 సంవత్సరాల కంటే తక్కువ సమయం పడుతుంది.

# 'సాల్వ్ ఫర్ టుమారో' సీజన్ 3ని ప్రారంభించిన సామ్ సంగ్





భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్ సంగ్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్& టెక్నాలజీ ట్రాన్స్ ఫర్, ఐఐటీ ఢిల్లీ, ఎలక్ట్రానిక్స్& ఇన్ఫర్మే షన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, భారతదేశంలో ఐక్యరాజ్యసమితి కార్యాలయం వ్యూహాత్మక సహకారంతో తన ఫ్లాగ్‌షిప్ సీఎస్ఆర్ కార్యక్రమం – 'సాల్వ్ ఫర్ టుమారో' మూడో ఎడిషన్‌ను ప్రకటించింది. సాల్వ్ ఫర్ టుమారోతో, సామ్‌సంగ్ దేశంలోని యువతలో వినూత్న ఆలోచనలు, సమస్యలను పరిష్కరించే సంస్కృతిని తీసుకు రావాలని లక్ష్యంగా పెట్టుకుంది. సాల్వ్ ఫర్ టుమారో 2024ని సామ్ సంగ్ సౌత్‌వెస్ట్ ఆసియా ప్రెసిడెంట్ & సీఈఓ శ్రీ జేబీ పార్క్, డా. సందీప్ ఛటర్జీ, ఎలక్ట్రానిక్స్ & ఐటి మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్, సైంటిస్ట్, భారతదేశంలోని ఐక్యరాజ్యసమితి రెసిడెంట్ కోఆర్డినేటర్ షోంబీ ఇతర ప్రముఖుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సీఎస్ఆర్ కార్యక్రమం వినూత్న పరిష్కారాల శక్తిని, జీవితాలను మార్చే సామర్థ్యాన్ని గుర్తిస్తుంది. బలమైన సామాజిక ప్రభావాన్ని చూపుతుంది. ఈ సంవత్సరం, 'సాల్వ్ ఫర్ టుమారో' ప్రోగ్రామ్ రెండు విభిన్న ట్రాక్‌లను పరిచయం చేసింది. స్కూల్ ట్రాక్, యూత్ ట్రాక్. ప్రతి ఒక్కటి నిర్దిష్ట థీమ్‌ను చాంపియన్ చేయడానికి అంకితం చేయబడింది. వివిధ వయసుల వర్గాలను లక్ష్యంగా చేసుకుంది. రెండు ట్రాక్‌లు ఒకేసారి నడుస్తాయి, విద్యార్థులందరికీ సమాన అవకాశం, స్థాయి పోటీ క్షేత్రాన్ని నిర్ధారిస్తుంది. స్కూల్ ట్రాక్ అనేది 14-17 సంవత్సరాల వయస్సు గల విద్యార్థుల కోసం రూపొందించబడింది. "కమ్యూనిటీ మరియు ఇన్‌క్లూజన్" అనే థీమ్‌పై దృష్టి సారిస్తుంది. వెనుకబడిన వర్గాల ఉన్నతి, సామాజిక ఆవిష్కరణల ద్వారా అందరికీ ఆరోగ్యం & సామాజిక చేరికల సౌలభ్యాన్ని మెరుగుపరచడానికి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరాన్ని ఈ ట్రాక్ నొక్కి చెబుతుంది.

# ఈ కూలర్లతో ఇల్లంతా కూల్.. కూల్..చౌకైన ధరకే ఏసీలాంటి చల్లదనం.....




సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరు ఏసీలు, కూలర్ల ముందే గడిపేస్తుంటారు. ఎందుకంటే ఎండ తీవ్రత తాళలేక ఇంట్లోనే చల్లని గాలిలో గడిపేస్తుంటారు. అయితే ఈ సీజన్‌లో ఏసీ లాంటి కూలర్లను కొనుగోలు చేయాలని భావిస్తే తక్కువ ధరల్లో బెస్ట్ ఎయిర్ కూలర్లపై దృష్టి పెట్టాలి. మరి అలాంటి కూలర్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. సమ్మర్ సీజన్‌లో ప్రతి ఒక్కరు ఏసీలు, కూలర్ల ముందే గడిపేస్తుంటారు. ఎందుకంటే ఎండ తీవ్రత తాళలేక ఇంట్లోనే చల్లని గాలిలో గడిపేస్తుంటారు. అయితే ఈ సీజన్‌లో ఏసీ లాంటి కూలర్లను కొనుగోలు చేయాలని భావిస్తే తక్కువ ధరల్లో బెస్ట్ ఎయిర్ కూలర్లపై దృష్టి పెట్టాలి. మరి అలాంటి కూలర్లు ఆన్‌లైన్‌లో అందుబాటులో ఉన్నాయి. అమెజాన్ డీల్స్‌లో లభించే ఈ పోర్టబుల్ ఎయిర్ కూలర్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆఫర్లలో భాగంగా తక్కువ ధరల్లోనే లభిస్తున్నాయి.

# ఎలక్షన్స్ తర్వాత రేట్లు పెంచనున్న ఎయిర్‌టెల్...!




**న్యూఢిల్లీ :** టెలికం కంపెనీలు ఎలక్షన్స్ తర్వాత కచ్చితంగా టారిఫ్‌లు పెంచుతాయని ఎనలిస్టులు చెబుతున్నారు.రేట్ల పెంపు కనీసం 15-17 శాతం ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. టారిఫ్‌లను మొదట ఎయిర్‌టెల్ పెంచుతుందని పేర్కొన్నారు. ఈ ఏడాది జూన్ 1 తో ఎంపీ ఎన్నికలు ముగుస్తాయి. జూన్ 4 న రిజల్ట్స్ వెలువడనున్నాయి. టెలికం కంపెనీలు చివరిసారిగా 2020 లో టారిఫ్ రేట్లను 20 శాతం మేర పెంచాయి. ఎయిర్‌టెల్ యావరేజ్ రెవెన్యూ పెర్ యూజర్ (ఆర్పూ) ప్రస్తుతం రూ.208 దగ్గర ఉందని, 2026-27 నాటికి ఈ నెంబర్‌ను రూ.286 కు పెంచుకోవాలని చూస్తోందని యాంటిక్ స్టాక్ బ్రోకింగ్ ఓ స్టేట్‌మెంట్‌లో పేర్కొంది. ఇండస్ట్రీలో ఈ కంపెనీ ఆర్పూనే ఎక్కువగా ఉందని తెలిపింది. 'టారిఫ్‌లను పెంచడం ద్వారా ఎయిర్‌టెల్ ఆర్పూ రూ.55 పెరుగుతుంది. 2జీ కస్టమర్లను 4జీకి మార్చడం ద్వారా మరో రూ.10 పెరుగుతుంది. 4జీ, 5జీ కస్టమర్లు ఎక్కువ డేటా ప్లాన్‌ను ఎంచుకునేలా చేయడం, పోస్ట్‌పెయిడ్ ప్లాన్లను అమ్మడం ద్వారా కంపెనీ ఆర్పూ అదనంగా రూ.14 పెరుగుతుంది' అని ఈ స్టాక్ బ్రోకింగ్ కంపెనీ వెల్లడించింది. ఎయిర్‌టెల్ కస్టమర్ల బేస్ ఏడాదికి 2 శాతం చొప్పున వృద్ధి చెందుతుందని అంచనా వేసింది. టారిఫ్ హైక్, 2జీ అప్‌గ్రేడేషన్, ఫైబర్ టూ హోమ్ వృద్ధి చెందడం, 5జీ అమలు చేశాక క్యాపెక్స్ తగ్గడంతో రానున్న మూడేళ్ల వరకు ఎయిర్‌టెల్ స్ట్రాంగ్‌గా కనిపిస్తోంది. ఈ కంపెనీ పెర్ఫార్మెన్స్ అదిరిపోతుంది' అని పేర్కొంది. సమస్యలు కూడా లేకపోలేదని, ప్రత్యర్థి కంపెనీలతో పోలిస్తే డిఫరెంట్ రూట్‌లో 5జీ సర్వీస్‌లను కంపెనీ తీసుకొచ్చిందని, కానీ సబ్‌స్క్రయిబర్లు పడిపోయే అవకాశం తక్కువని తెలిపింది.

# గడ్డు కాలం ముగిసింది.. గాడిన పడుతున్నాము...!




**న్యూఢిల్లీ :** ఇటీవల పైలట్ల నుంచి తీవ్ర ఆందోళనను ఎదుర్కొన్న విస్తారా ఎయిర్‌లైన్స్ కార్యకలాపాలు తిరిగి పుంజుకుంటున్నట్లు ప్రకటించింది. గత వారం చోటు చేసుకున్న సర్వీసుల రద్దు, ఆలస్యంపై విస్తారా ఎయిర్‌లైన్స్ సిఇఒ వినోద్ కన్నన్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం గడ్డు పరిస్థితులు తొలగిపోయాయని సిబ్బందితో నిర్వహించిన ఆన్‌లైన్ సమావేశంలో పేర్కొన్నారు. కార్యకలాపాలు కూడా గాడిన పడ్డాయని తెలిపారు. ఏప్రిల్ నుంచి అమల్లోకి వచ్చిన కొత్త కాంట్రాక్టుతో వేతనాలు తగ్గుతాయని విస్తారా పైలట్లు అసంతృప్తితో తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సంస్థ నిర్ణయాలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. అనారోగ్యం సాకుతో వారంతా మూకుమ్మడిగా సెలవులు పెట్టారు. దీంతో మార్చి 31 నుంచి ఏప్రిల్ 2 మధ్య సగానికి పైగా సర్వీసులు రద్దయ్యాయి. అర్థంతరంగా విమానాలు నిలిచిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. దీనిపై విస్తారా యాజమాన్యాన్ని రెగ్యులేటర్ డిజిసిఎ తీవ్రంగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

# పవన్ కళ్యాణ్‌కు షాక్!


## జనసేన పార్టీ యూట్యూబ్ ఛానల్ హ్యాక్

**అమరావతి:** జనసేన పార్టీకి చెందిన అధికారిక యూట్యూబ్ ఛానల్ హ్యాకయింది. అసలే ఎన్నికల టైమ్ కావడంతో పార్టీకి సంబంధించిన వీడియోలు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సభలు, సమావేశాలు ఉండటంతో పార్టీ యూట్యూబ్ ఛానల్ యాక్టివ్గా ఉంది. ఈ క్రమంలో కొందరు హ్యాకర్లు జనసేన యూట్యూబ్ ఛానల్ ను టార్గెట్ చేసి హ్యాక్ చేశారు. జనసేన వీడియోలను తొలగించిన హ్యాకర్లు బిట్ కాయిన్ వీడియోలు అప్ లోడ్ చేస్తున్నారు. జనసేన యూట్యూబ్ ఛానల్ పేరు తొలగించి, మైక్రో స్ట్రాటజీ అని పేరు మార్చేశారు హ్యాకర్లు. సాధారణ సమయంలోనే రాజకీయ పార్టీల అధికారిక సోషల్ మీడియా ఖాతాలతో పాటు రాజకీయ నాయకుల సోషల్ అకౌంట్లు సైతం హ్యాకింగ్ కు గురయ్యేవి. అసలే ఎన్నికల సమయం కావడంతో పార్టీలు, నేతలు జాగ్రత్తగా ఉంటున్నారు. ఏ క్షణంలో ఏ పార్టీకి చెందిన ట్విట్టర్, ఫేస్ బుక్, యూట్యూబ్ అకౌంట్లు హ్యాకింగ్ బారిన పడతాయో చెప్పలేని పరిస్థితులు నెలకొన్నాయి. ఏప్రిల్ 18న ఏపీలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. మరోవైపు కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన



అధినేత పవన్ కళ్యాణ్ ఏపీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నారు. గత నెలలోనే ఎన్నికల ప్రచారం మొదలుపెట్టిన పవన్ కళ్యాణ్.. ఉగాది తరువాత టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు, బీజేపీ ఏపీ అధ్యక్షురాలు పురంధేశ్వరిలతో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నారు. ఆదివారం (ఏప్రిల్ 14) సాయంత్రం 4: 00 గంటలకు గుంటూరు జిల్లా తెనాలి నియోజకవర్గంలో నిర్వహించనున్న వారాహి విజయభేరి బహిరంగ సభలో జనసేనాని పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. వారాహి విజయభేరి పేరుతో పవన్ సభలు నిర్వహించి ప్రసంగిస్తున్నారు. తన నియోజకవర్గం పిఠాపురంలో ఐదు రోజులపాటు ప్రచారం నిర్వహించారు. పొత్తు ధర్మంలో భాగంగా టీడీపీ, బీజేపీ అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లోనూ పవన్ ప్రచారం చేసి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నారు.

# అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? నిప్పులు చెరిగిన కేసీఆర్




రంగారెడ్డి : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వంపై బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిప్పులు చెరిగారు. ఈ పదేండ్లలో ప్రజల్లో భావోద్వేగాలు పెంచడం తప్ప ఒక్క మంచి పని కూడా చేయలేదు. అయితే మోడీ.. తప్పితే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? అని కేసీఆర్ నిలదీశారు. చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

ఈ దేశంలో బీజేపీ పదేండ్ల నుంచి అధికారంలో ఉంది. భావోద్వేగాలు పెండచం తప్ప, మతపిచ్చి లేపడం తప్ప, ఏదన్న మంచి పని జరిగిందా..? పెట్రోల్ ధర ఏంది.. డిజీల్ ధర ఏంది..? దేశంలో ఏం జరుగుతంది. మా పార్టీలో జాయిన్ అవుతావా లేదా జైలుకు పోతావా..? అయితే మోడీ.. తప్పిదే ఈడీ.. ఇదేనా బీజేపీ రాజకీయం..? ఇదేనా దేశాన్ని ముందకు తీసుకుపోయే పద్ధతి..? ఇదేనా ప్రజాస్వామ్యాన్ని ఎక్కడికక్కడ పాతరేసే పద్ధతి..? అంటూ కేసీఆర్ బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీశారు.

**బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..?**


గుడ్డిగా ఓటు వేయొద్దు. చాలా ఇబ్బందులు వస్తాయి. బీజేపీ చరిత్ర మీరు చూడలేదా..? ఒక్క మాట ఆలోచించాలి. ఈ బీజేపీ ప్రభుత్వం గత పదేండ్లలో దేశ వ్యాప్తంగా 157 మెడికల్ కాలేజీలు మంజూరు చేసింది. మెడికల్ కాలేజీలు తెలంగాణకు మంజూరు చేయాలని నేను 100 ఉత్తరాలు రాశాను. ఒక్క కాలేజీ ఇవ్వలేదు. అలాంటి బీజేపీకి ఒక్క ఓటు ఎందుకు వేయాలి. కేంద్రంలో ఉన్న చట్టం ప్రకారం ఒక రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు ఉంటే అన్ని జిల్లాలకు ఒకటి చొప్పున నవోదయ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. అలా మనకు 23 కొత్త నవోదయ పాఠశాలలు రావాలి. వీటి కోసం వంద యాభై ఉత్తరాలు రాశాను. స్వయంగా అడిగాను. కానీ ఇవ్వలేదు. చట్టాన్ని ఉల్లంఘించిన బీజేపీకి ఎందుకు ఓటు వేయాలి..? దేని కోసం ఓటు వేయాలి..? అని కేసీఆర్ ప్రశ్నించారు.

**మత పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు..**

నా మెడ మీద కత్తి పెట్టి రాష్ట్రానికి నిధులు బంద్ చేస్తా.. సంవత్సరానికి రూ. 5 వేల కోట్లు గుంజుకుంటా.. రైతుల మోటార్లకు మీటర్లు పెట్టాలన్నాడు మోడీ. నా ప్రాణం పోయినా మీటర్లు పెట్టను అని చెప్పాను. నేను మీటర్లు పెట్టలేదు. ఆనాడు ఏడాదికి రూ. 5 వేల కోట్లు కోసిండు మోడీ. అలా రూ. 30 వేల కోట్ల నష్టం వచ్చింది. రైతాంగాన్ని కాపాడుకోవాలని, వారి బాధలు తెలుసు కాబట్టి, కరెంట్ అవసరం కాబట్టి వాళ్ల మీద భారం పడొద్దని మీటర్లు పెట్టలేదు. ఇప్పుడు బీజేపీకి ఓటేస్తే మాకు ఓటేసింద్రు మీటర్లు పెట్టండి అంటరు. మీటర్లు రావొద్దు అంటే ఓటు వేయొద్దు.. బీజేపీని నేలకేసి గుద్దాలి. అప్పుడే మనకు సరైన తెలివి ఉన్నట్టు.. రాజకీయ పరిజ్ఞానం ఉన్నట్టు. దయచేసి ఆలోచించండి. వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో ఎక్కడికక్కడ కొనుగోలు కేంద్రాలు పెట్టి ధాన్యం కొన్నాం. మీ బ్యాంకుల్లో డబ్బులు వేశాం. దళారీల బాధ లేకుండా మద్దతు ధర ఇచ్చాం. ధాన్యం ఎక్కువ పండింది కొనాలని ఢిల్లీలో ధర్నా చేశాం. నూకలు తినమని చెప్పినందుకు బీజేపీకి ఓట్లు వేయాల్నా..? మన ఏడు మండలాలు తీసుకుని ఆంధ్రాకు అప్పగించింది. ఏడాదికి 300 మెగావాట్ల కరెంట్ అందించే సీలేరు ప్రాజెక్టులను ఆంధ్రాకు అప్పగించింది. ఐటీఐఆర్‌ను రద్దు చేసింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు ఫ్యాకర్టీ పెట్టలేదు. ఏ వర్గానికి న్యాయం జరగలేదు. మత్తులో, మతంలో పడి.. పిచ్చిలో పడి ఓట్లు వేస్తే మనం పిచ్చి లేసి పోతాం తప్ప మన అవసరాలు తీరవు. ఉద్యోగాలు రావు. దేశంలో 30 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. మొండి బీజేపీ ప్రభుత్వం దాన్ని నింపడం లేదు. గుడ్డి కన్ను మూసిన ఒక్కటే తెరిచిన ఒక్కటే. బీజేపీ ఓటు వేసిన ఒక్కటే వేయకున్న ఒక్కటే అని కేసీఆర్ పేర్కొన్నారు.

# మా ఎమ్మెల్యేలకు రూ.50 కోట్లు ఆఫర్ చేశారు.. బీజేపీపై సిద్ధరామయ్య సంచలన ఆరోపణలు

బెంగళూరు: భారతీయ జనతా పార్టీపై కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దక్షిణాది రాష్ట్రంలో 'ఆపరేషన్ కమలం' చేపట్టాలని బీజేపీ ప్రయత్నిస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ. 50 కోట్లు ఆఫర్ చేసిందని ఆరోపించారు. శుక్రవారం ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో సిద్ధరామయ్య ఈ వ్యాఖ్యలు చేశారు. 'గత ఏడాది కాలంగా బీజేపీ నా (కాంగ్రెస్) ప్రభుత్వాన్ని విచ్ఛిన్నం చేసేందుకు ప్రయత్నిస్తోంది. మా ఎమ్మెల్యేలకు ఒక్కొక్కరికి రూ. 50 కోట్లు ఆఫర్ చేసింది. అయితే, వారి ప్రయత్నాలు విఫలమయ్యాయి. మా ఎమ్మెల్యేలు ఒక్కరు కూడా పార్టీని వీడరు. నా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్ల పూర్తి పదవీకాలాన్ని పూర్తి చేస్తుంది' అని సిద్ధరామయ్య చెప్పుకొచ్చారు. అదే సమయంలో లోక్‌సభ ఎన్నికల్లో తమకు 400పైగా సీట్లు వస్తాయంటూ బీజేపీ చేస్తున్న ప్రచారంపై కూడా సిద్ధరామయ్య స్పందించారు. ఈ ఎన్నికల్లో కేంద్రంలో



ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు ఎన్డీయేకు తగినన్ని సీట్లు రావని అభిప్రాయపడ్డారు. అదేవిధంగా విపక్ష 'ఇండియా' కూటమికి పూర్తి మెజారిటీ రాకపోవచ్చన్నారు. కర్ణాటక రాష్ట్రంలో తమ పార్టీ 15 నుంచి 20 లోక్‌సభ స్థానాల్లో విజయం సాధిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఇరాన్ బెదిరింపు నేపథ్యంలో..

## హై అలర్ట్‌లో ఇజ్రాయిల్

గాజా: ఇజ్రాయిల్ పై ఏ క్షణమైనా ఇరాన్ అటాక్ చేస్తుందని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వెల్లడించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ ఒకటో తేదీన డమస్కస్‌లో జరిగిన ఓ దాడి కేసులో ఆగ్రహంతో ఉన్న ఇరాన్.. దానికి ప్రతీకారంగా ఇజ్రాయిల్‌పై అటాక్ చేయాలన్న దీక్షతో ఉన్నది. శుక్రవారం ఎటువంటి దాడి జరగపోయినా. ఇజ్రాయిల్ రక్షణ దళాలు మాత్రం హై అలర్ట్‌లో ఉన్నాయి. కొన్ని చోట్ల యాంటీ మిస్సైల్ మొబైల్ లాంచర్లను అప్రమత్తం చేశారు. ఇరాన్ దాడుల్ని తిప్పికొట్టేందుకు ఇజ్రాయిల్ దళాలు కంటి మీద కునుకు లేకుండా జాగ్రత్తగా ఉన్నాయి. లెబనాన్‌లో ఉన్న హిజ్‌బుల్లా కేంద్రాన్ని శుక్రవారం టార్గెట్ చేసిన ఇజ్రాయిల్ ప్రకటించింది. ఇజ్రాయిల్‌పై ఇరాన్ దాడి చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్న నేపథ్యంలో.. లుఫ్తాన్సా విమాన సంస్థ తమ విమానాలను నిలిపివేసింది.

# వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి

- వికలాంగుల హక్కుల చట్టం 2016 అమలుకు ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలి
- హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్




**హైదరాబాద్ (గరుడ వార్త) :** వికలాంగుల చట్ట పర హక్కులను అమలు చేయాలని, స్థానిక పంచాయితి మున్సిపల్ ఎన్నికల్లో వికలాంగులకు 5% రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ రోజు ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతు రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల జనాభా 21 రకాల వివిధ వికలాంగుల బాధలు ఘోరంగా ఉన్నాయని తెలిపారు. వికలాంగుల కుటుంబాల ప్రభావిత 80 లక్షలు జనాభా తీరాలంటే వారికి రాజకీయ రిజర్వేషన్లు, రాజ్యాధికారంలో సంపూర్ణ భాగస్వామ్యం కల్పించాలని ఆయన అన్నారు. జాతీయ కాంగ్రెస్ పార్టీ ఇటీవలనే స్థానిక సంస్థల్లో వికలాంగులకు అవకాశము కల్పిస్తామని మ్యానిఫెస్టోలో హామీ ఇచ్చారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలిత రాజస్థాన్, ఛతిష్ ఘడ్ రాష్ట్రాల్లో వికలాంగులకు పంచాయితి మున్సిపల్ చట్ట సవరణ చేసి ప్రాతినిధ్యం కల్పించారని రాపోలు భాస్కర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది చెప్పారు. అదే కాంగ్రెస్స్ ప్రభుత్వం తెలంగాణలో వెంటనే ఏఐసీసీ మ్యానిఫెస్టోలో 8 పేజీ 8 వ అంశాన్ని గౌరవించి వెంటనే 5% వికలాంగులకు పంచాయితి సర్పంచ్, వార్డు మెంబర్లు, మండల పరిషత్, ఎంపీటీసీ, జిల్లా పరిషత్, జడపీటీసీ, మున్సిపల్ వార్డులు, చైర్మన్లు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మేయర్లు అన్ని హెూదాల్లో వికలాంగులకు 5% రిజర్వేషన్ ఇవ్వాలని ముఖ్యమంత్రిని రాపోలు భాస్కర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది కోరారు. జాతీయ అంతర్జాతీయ చట్టాలున్నా, అమలులో చాలా లోపాలు ఉన్నాయని రాపోలు భాస్కర్ చెప్పారు. ముఖ్యంగా చట్టప్రకారం జిల్లా కోర్టులు, ప్రత్యేక న్యాయవాదులు పబ్లిక్ ప్రాసిక్యూటర్ లను వెంటనే ఏర్పాటు చేసి గ్రామీణ ప్రాంతాలలో వికలాంగులకు సత్వర న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వికలాంగుల కోసం ప్రతి రెండవ శనివారం రోజంతా, ప్రత్యేక న్యాయ సలహా శిబిరం అవసరం అయిన వారికి కేసుల ద్వారా న్యాయం అందించే ప్రయత్నం చేస్తున్నామని రాపోలు భాస్కర్ వివరించారు. చట్టంలోని ఏన్నో అంశాలు పేపరు మీదనే తప్ప, వికలాంగుల జీవితాల్లో మార్పు రాలేదని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ, ఉపాధి కల్పన, జిల్లా కోర్టులో సత్వర న్యాయం, సమాజంలో అన్ని స్థాయిల్లో అవకాశాలూ, ముఖ్యంగా రాజకీయ హక్కుల విషయంలో వికలాంగులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని రాపోలు భాస్కర్ హైకోర్టు ప్రముఖ న్యాయవాది చెప్పారు. జాతీయ స్థాయిలో కూడా వికలాంగుల నెట్ వర్క్ సంఘాలతో అనుభవజ్ఞులతో కలిసి పని చేస్తున్నట్లు చెప్పారు. న్యాయము కోసం అవసరం అయితే సుప్రీం కోర్టు వరకు కూడా వెళ్తానని హైకోర్టు ప్రముఖ న్యాయవాది రాపోలు భాస్కర్ పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో వికలాంగుల నెట్ వర్క్ జాతీయ నాయకులు, తెలుగు రాష్ట్రాల బాధ్యులు, వికలాంగుల జవాబు చానల్ నల్లగొండ శ్రీను పాల్గొన్నారు.

# ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి: ప్రియాంక పిలుపు

- ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి
- ఎన్నికల్లో పోరు అసలు సమస్యలపైనే జరగాలి
- నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం జనం జీవితాల్లో నిజాలు
- మార్పు కోసం వోటు వేయండి
- ఉత్తరాఖండ్‌లో ప్రియాంక పిలుపు



**రామ్‌నగర్ (ఉత్తరాఖండ్):** ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాల్లో ఉపయోగించే పదాలకు మోసపోవద్దని ప్రజలకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా శనివారం కోరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మార్పు కోసం వోటు వేయాలని ప్రజలకు ప్రియాంక పిలుపు ఇచ్చారు. ఉత్తరాఖండ్ రామ్ నగర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రియాంక ప్రసంగిస్తూ, ఎన్నికల్లో పోరాడవలసింది అసలు సమస్యలపైనే గానీ శుష్క ప్రియాలపై కాదని అన్నారు. 'మోడీజీ తన ఎన్నికల ప్రసంగాలలో వాడే పదాలకు పడిపోవద్దు. మీరు వోటు వేసే ముందు గడచిన పది సంవత్సరాల్లో మోడీ ప్రభుత్వం మీ జీవితాల్లో సకారాత్మక మార్పు తెచ్చిందా అని మిమ్మల్ని మీరు నిజాయతీగా ప్రశ్నించుకోవాలి' అని ఆమె సూచించారు. అంతకంతకు పెరుగుతున్న నిరుద్యోగిత, నియంత్రణ లేని ద్రవ్యోల్బణం, పేపర్‌లీక్ కుంభకోణాలు ప్రజల జీవితాల్లో సత్యాలని, గడచిన పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నందున బిజెపి ప్రభుత్వానిదే వీటికి బాధ్యత అని ఆమె ఆరోపించారు. రిసార్ట్ రిసెప్షనిస్ట్, ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావోకు చెందిన అంకిత భండారి హంతకులను కాపాడుతున్నది ఎవరని మోడీని జనం అడగాలి అని కూడా ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం తమ వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రియాంక ఆరోపిస్తూ, యువజనులకు రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి పౌరుని బ్యాంక్ ఖాతాల్లో రూ. 15 లక్షల డిపాజిట్ వంటి వాగ్దానాలు ఇప్పటికీ నెరవేరలేదని ప్రజలకు గుర్తు చేశారు. ఓట్ల కోసం ప్రతి ఎన్నికలు బిజెపి ఉపయోగించుకుంటున్నదని కూడా ఆమె ఆరోపించారు. 'హిమాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రాన్ని దేవ్‌భూమిగా మోడీ అభివర్ణించారు. కాంగ్రెస్ ఆ ఎన్నికల్లో గెలిచింది. కొన్ని నెలల తరువాత ఒక విపత్తు సంభవించినప్పుడు మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సహాయంగా ఒక్క పైసా కూడా విదల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం సొంత వనరుల నుంచే సహాయం అందజేసింది' అని ప్రియాంక చెప్పారు. 'దేవ్‌భూమి' పదాన్ని బిజెపి నేతలు రాజకీయ కారణాలతో ఎన్నికల ప్రసంగాల్లో ఉపయోగించారని ఆమె ఆరోపించారు. ప్రధాని 'బార్ బార్ మోడీ సర్కార్' (మళ్లీ మళ్లీ మోడీ ప్రభుత్వం) అని అంటున్నప్పుడు "ఔర్ కిత్నీ బార్ మోడీ సర్కార్' (ఇంకా ఎన్ని సార్లు మోడీ ప్రభుత్వం) అని అడుగుతున్నట్లుగా తాను భావిస్తుంటానని ప్రియాంక తెలిపారు. 'త్యాగం హిందు మతంలో ఎంతో విలువైనది. సిసలైన విశ్వాసం త్యాగాల నుంచి ఉత్పన్నం అవుతుంది. నాకు త్యాగం తెలుసు. 19 ఏళ్ల యువతిగా నేను మా తండ్రి శరీర భాగాలను మా తల్లి ముందు ఉంచాను. మా హృదయాల్లో సిసలైన విశ్వాసం ఉన్నందున అమరుడైన మా తండ్రిని వారు అవమానించినప్పుడు మేము మౌనం వహిస్తుంటాం' అని ప్రియాంక చెప్పారు. ఆమె తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ1991లో హత్యకు గురయ్యారు. కాగా, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఉత్తరాఖండ్‌లో ఇదే తొలి ప్రధాన ర్యాలీ.

# భద్రాద్రి సీతారాముడి కళ్యాణానికి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు



హైదరాబాద్ : భద్రాచలంలో జరిగే శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణం , పట్టాభిషేకం తిలకించడానికి వచ్చే వివిఐపి, వీఐపీలు, ఉభయ దాతలు, సామాన్య భక్తులకు టికెట్ల వివరాలు అలాగే వసతి కోసం గదులను కూడా ఆన్ లైన్ లో ఉంచామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. టిక్కెట్ల వివరాలు ఇలా ఉన్నాయి. ఉభయ దాతల టికెట్లు– రూ. 7,500, వివిఐపి టికెట్లు రూ. 2,500, విఐపి టికెట్లు రూ. 2,000, సామాన్య భక్తులకు 1,000 నుండి రూ. 300, అలాగే రూ. 150 –రేట్ల ప్రకారం అందుబాటులో ఉంచామని దానికి సంబంధించిన వెబ్ సైట్ భద్రాద్రి టెంపుల్ డాట్ తెలంగాణ డాట్ జీఓవీ డాట్ ఇన్ https://bhadradritemple.telangana.gov.in ద్వారా టికెట్లు పొందవచ్చని జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V, RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com